31 YEARS ANNIVERSARY

www.prajadarbar.net

# ప్రజాదర్బార్

తెలుగు దినపత్రిక

PRAJADARBAR TELUGU DAILY

Editor : G. VENU GOPAL SHARMA



**ప్రకటనకర్తలకు విజ్ఞప్తి !**

ప్రజాదర్బార్ దినపత్రికలో ప్రచురణకు ప్రభుత్వ ప్రకటనలు, కోర్టు నోటీసులు, ఇతరత్రా సమాచారాన్ని ఈ క్రింది చిరునామాకు తెలుపగలరు.



ప్రజాదర్బార్ దినపత్రిక కార్యాలయం
శర్మా కాంప్లెక్స్, మెయిన్ రోడ్డు,
ఉప్పల్, హైదరాబాద్

Phone & Fax : 040-27201814, 9440391525
Email : prajadarbar94@gmail.com



సంపుటి : 31 సంచిక : 334 హైదరాబాద్, కర్నూలు, తిరుపతి, కడప, అనంతపురం Tuesday, March,17, 2026 పేజీలు : 12+8 వెల : రూ. 4.00




హైదరాబాద్,మార్చి16: ప్రతిపౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా బడ్జెట్‌ను రూపొందించినట్లు తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా తెలిపారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగుతోందన్నారు. 2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు వేస్తున్నట్లు గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. అసెంబ్లీలో తొలిసారి తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. ఆపై గవర్నర్ శివప్రతాప్ శుక్లా ఉభయసభలను ఉద్దేశించి తెలుగులో ప్రసంగించారు. తొలుత గవర్నర్ తన ప్రసంగాన్ని తెలుగులో ప్రారంభించడంవిశేషం. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యమని గవర్నర్ పేర్కొన్నారు. ప్రస్తుతం దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోందని తెలిపారు.

### ప్రతి పౌరుడికి అభివృద్ధిలో భాగస్వామ్యం..

# భాగస్వామ్యం...

## ఆమేరకు తెలంగాణ బడ్జెట్

**2047 తెలంగాణ రైజింగ్ దిశగా అడుగులు - 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం**

**దేశ జీడీపీకి తెలంగాణ 4.99 శాతం అందిస్తోంది - ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి**

**గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల పెట్టుబడులు - హిల్ట్ పాలసీ ద్వారా పరిశ్రమల భూముల బదలాయింపు**

**రాష్ట్రంలోని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం - మూసీనది ప్రక్షాళనకు పథకాల రచన చేపట్టాం**

తెలంగాణను గ్లోబల్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తెలిపారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా 5 లక్షల 72 వేల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయని గవర్నర్ పేర్కొన్నారు. ఆర్ఆర్ఆర్, ఓఆర్ఆర్‌కు అనుబంధంగా రేడియల్ రోడ్లు నిర్మిస్తామని తెలిపారు. ఫ్యూచర్ సిటీ నుంచి బందర్ పోర్టు వరకు గ్రీన్ ఎక్స్‌ప్రెస్‌వే నిర్మాణం చేపడతామని వివరించారు. బుల్లెట్ రైళ్లకు శంషాబాద్ కేంద్రంగా మారబోతోందన్నారు. వరంగల్, ఆదిలాబాద్‌లో కొత్త ఎయిర్‌పోర్టులు రాబోతున్నా యని గవర్నర్ వెల్లడించారు. ఇల్లులేని పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నామని గవర్నర్ తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా 4లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. రైతు భరోసా కింద 9 రోజుల్లో రూ.9వేల కోట్లు అందించామని చెప్పారు. ఎస్‌హెచ్‌జీలకు రూ.లక్ష కోట్ల రుణాలు అందించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. అన్ని నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్ ఏర్పాటు చేస్తామన్నారు. కొడంగల్ ప్రాంతం పారిశ్రామికవాడగా మారబోతోందని గవర్నర్ వెల్లడించారు. ఐటీ ఎగుమతులు రూ.3.13 లక్షల కోట్లకు చేరాయన్నారు. వ్యవసా యరంగ అభివృద్ధికి రేర్ నమూనా రూపొం దించామని తెలిపారు. ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక అమలుకు 99 రోజుల కార్యాచరణ రూపొందించి నట్లు తెలిపారు. ప్రజావాణికి వచ్చిన 64,697 పిటిషన్లలో 47,670 పరిష్కరించామని గవర్నర్ శివప్రతాప్ శుక్లా పేర్కొన్నారు. ప్రతి పౌరుడు అభివృద్ధిలో భాగస్వామిగా ఉండేలా రాష్ట్ర బడ్జెట్ ఉంటుందనిశుక్లా అన్నారు. ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. శ్రమించే చేతత్వం గల తెలంగాణ ప్రజలకు శుభాకాంక్షలు. ప్రజా కేంద్రీకృత పాలన ప్రభుత్వ విధానం. విజన్-2047 ద్వారా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థకు రోడ్డు మ్యాప్ రూపొందించాం. రాష్ట్ర తలసరి ఆదాయం రూ.4.18లక్షలకు చేరింది. క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ ద్వారా రాష్ట్రాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోంది. పట్టణాభివృద్ధికి క్యూర్ మోడల్ అనుసరిస్తున్నాం. 2031 నాటికి పట్టణ జనాభా 53.8 శాతానికి చేరుతుందని అంచనా. జీహెచ్‌ఎంసీని ఇటీవలే 3 కార్పొరేష న్లుగా.. హైదరాబాద్ మెట్రోపాలిటన్ ప్రాంతాన్ని 4 కమిషనరేట్లుగా విభజించాం...

### శాసనసభ ఆవరణలో

## తెలంగాణ తల్లి విగ్రహం

### లాంఛనంగా ప్రారంభించిన గవర్నర్ శుక్లా



శాసనసభ ప్రాంగణంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. పునరుద్ధరించిన మండలి భవనం ముందు తెలంగాణ తల్లి విగ్రహాన్ని రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌తో పాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. రాష్ట్ర శాసనసభ ఆవరణలో రాష్ట్ర ఆత్మగౌరవ చిహ్నంగా నూతనంగా రూపొందించిన 'తెలంగాణ తల్లి' విగ్రహాన్ని గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా వైభవంగా ఆవిష్కరించారు.



### హైదరాబాద్‌లో

# వర్షం..

### ఒక్కసారిగా మారిపోయిన వాతావరణం

**హైదరాబాద్,మార్చి,16:** హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. సోమవారం సాయంత్రం భాగ్యనగర ంలో భారీ వర్షం కురిసింది. ఉరుము లు, మెరుపులతో కూడిన వర్షం కురవ డంతో పలు ప్రాంతాలు జలమయ మయ్యాయి. కార్యాలయాల నుంచి ఇంటికి వెళ్లే సమయంలో వర్షం పడట ంతో ఉద్యోగులు, వాహనదారులు ఇబ్బందిపడ్డారు. మాదాపూర్, గచ్చి బౌలి, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్, ఖైరతాబాద్, అమీర్‌పేట్, కూకట్‌పల్లి, సికింద్రాబాద్ ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. నగరంలో పలుచోట్ల రోడ్లపై నీరు మోకాళ్ల లోతుకు వచ్చింది. నగరంలో పలుచోట్ల భారీగా ట్రాఫిక్ జామ్ అయింది. వరద నీటిని తొలగిం చేందుకు డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందాలు రంగంలోకి దిగాయి.



## కటక్ ఆస్పత్రిలో దారుణం

### ఐసియులో చెలరేగిన మంటలు - పదిమంది రోగుల దుర్మరణం

**భువనేశ్వర్,ఫిబ్రవరి 16:** ఒడిషాలోని కటక్ ఆస్పత్రి ఐసీయూలో అగ్నిప్రమాదం సంభవించింది. ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో రోగులు, సిబ్బంది భయాం దోళనకు గురయ్యారు. రోగులను ఐసీయూ నుంచి బయటికి తీసుకువెళ్లే క్రమంలో పలువురు సిబ్బందికి కూడా కాలిన గాయాలయ్యాయి. ఒడిశాలోని కటక్ సిటీ లోగల ప్రభుత్వ ఆస్పత్రిలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కటక్‌లోని ఎస్‌సీబీ ప్రభుత్వ మెడికల్ కాలేజీ ఆస్పత్రి ట్రామా కేర్ విభాగం ఐసీయూలో ఆదివారం అర్ధరాత్రి మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 10 మంది రోగులు దుర్మరణం పాలయ్యారు. మరో 11 మందికి గాయాలయ్యాయి. ఒడిశా సీఎం మోహన్ చరణ్ మాఝీ ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.

## భారీగా పెరిగిన ముడి చమురు ధరలు



న్యూఢిల్లీ,ఫిబ్రవరి 16:పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రపంచ చమురు మార్కెట్లలో భారీ మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఇంధన రవాణాకు అంతరాయం కలుగుతున్న కారణంగా ముడిచమురు ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇరాన్‌పై ఇజ్రాయిల్,అమెరికాలు దాడులు కొనసాగించడం తో ప్రాంతీయ ఉద్రిక్తతలు మరింత తీవ్రమయ్యాయి. ఈ పరిణామాల ప్రభావంతో అంతర్జాతీయ చమురు ధరలు మరోసారి 100 డాలర్లను దాటాయి. బ్యారెల్ ధర 106 డాలర్లకు చేరుకోగా,ధర సుమారు 2.6 శాతం పెరిగి 101 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇరాన్‌పై దాడులు ప్రారంభమైన తర్వాత చమురు మార్కెట్లలో గణనీయమైన పెరుగుదల నమోదై, ధరలు దాదాపు 40 శాతం వరకు పెరిగి 2022 తర్వాతి గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి.

## దీక్షలో ఉన్న విద్యార్థులకు స్కూలులోకి అనుమతి నిరాకరణ

### మెట్‌పల్లిలో స్కూల్ వద్ద హనుమాన్ దీక్షాపరుల ఆందోళన

జగిత్యాల,మార్చి16: జిల్లాలోని మెట్ పల్లి పట్టణంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. స్థానికంగా ఉన్న నిఖిల్ భారత్ స్కూల్ వద్ద హనుమాన్ దీక్షలో ఉన్న విద్యార్థులను పాఠశాలలోకి అనుమతించకపోవడంతో వివాదం చెలరేగింది. అందిన సమాచారం మేరకు.. హనుమాన్ మాలలో ఉన్న ఐదుగురు విద్యార్థులు దీక్షా వస్త్రాలు ధరించి పాఠశాలకు వచ్చారు. అయితే స్కూల్ యాజమాన్యం నియమ నిబంధనలను కారణం గా చూపిస్తూ వారికి పాఠశాలలోకి ప్రవేశం ఇవ్వలేదు. దీక్షా వస్త్రాలు ధరించి రావడం పాఠశాల నిబంధనల కు విరుద్ధమని యాజమాన్యం పేర్కొన్నట్లు తెలుస్తోంది. విద్యార్థులను అడ్డుకోవడంపై హనుమాన్ దీక్షలో ఉ న్న భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాఠశా ల యాజమాన్యం చర్యలను నిరసిస్తూ స్కూల్ ముందు హనుమాన్ స్వాములు ధర్నాకు దిగారు.

### ప్రాణాలు తీసిన చేపల వేట

## మూసీలో మునిగి ముగ్గురు యువకులు మృతి

హైదరాబాద్,మార్చి16: చేపల వేటకు వెళ్లి.. ముగ్గురు యువకులు మృతి చెందిన సంఘటన గండిపేట జలాశయం దిగువన ఉన్న మూసి నది పరివాహక ప్రాంతంలో చోటు చేసుకుంది. పోలీ సులు, రెస్క్యూ టీం నదిలో గాలించి వారి మృతదే హాలను సోమవారం ఉదయం ఒడ్డుకు తీసుకువ చ్చారు. పోలీసుల కథనం ప్రకారం.. హైదరాబా ద్‌లోని ఇబ్రహీంబాగ్‌కు చెందిన కార్తీక్ (25), గోవర్ధన్ (23), వెంకటేష్ (25)లు ఆదివారం మూసి నది పరివాహక ప్రాంతంలో చేపల వేటకు వెళ్లారు. లోతు ఎక్కువగా ఉండడంతో.. వారు నదిలో మునిగిపోయారు. ఈ విషయాన్ని స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. అలాగే రెస్క్యూ టీమ్‌ను సైతం అక్కడికి రప్పించారు.

## ఆరు గ్యారెంటీలపై అసెంబ్లీలో నిలదీస్తాం

### గన్‌పార్క్ వద్ద అమరులకు కెటిఆర్ తదితరుల నివాళి



**హైదరాబాద్,మార్చి16:** ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ సర్కార్ మోసం చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ హయాంలో రైతుబంధు ఠంచనుగా పడేదని గుర్తుచేశారు. అదే కాంగ్రెస్ పాలనలో పంటలు ఎండిపోతున్నా రైతుబంధు దిక్కులేదని మండిపడ్డారు. అసెంబ్లీ సమావేశా లు ప్రారంభం కానున్న నేపథ్యంలో హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద అమరవీరుల స్తూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. శాసనసభ సమావేశాలకు ముందు అమరవీరుల స్థూపానికి నివాళులర్పించామని తెలిపారు. అమరవీరుల స్ఫూర్తిని గుర్తుచేసుకుంటూ, వారి త్యాగాలను స్మరించుకుంటూ నివాళులర్పించామని పేర్కొన్నారు. రాష్ట్రంలో వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందని గుర్తుచే శారు. రెండు న్నరేళ్లవుతున్నా ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదని విమర్శిం చారు. ఆనాడు గవర్నర్‌తో చట్టబద్ధత కల్పిస్తామని చెప్పించారని తెలిపారు.

### హైదరాబాద్ నార్సింగ్‌లో

# దారుణం

### ఆరేళ్ల బాలికపై కామాంధుడి అత్యాచారం..హత్య



**హైదరాబాద్,మార్చి16:** హైదరాబాద్ నగరంలోని నార్సిం గిలో దారుణం చోటుచేసుకుంది. ఓ కామాంధుడు.. ఆరేళ్ల బాలికపై అత్యాచారం చేసి హత్య చేశాడు. చాక్లెట్ ఇప్పిస్తానం టూ బాలికను నమ్మించి అత్యాచారం చేసి ప్రాణాలు తీశాడు. చిన్నారి ఆదివారం సాయంత్రం నుంచి కనిపించకపోవడం తో రాత్రి 10 గంటలకు నార్సింగి పోలీస్ స్టేషన్‌లో తల్లిదం డ్రులు ఫిర్యాదు చేశారు. సీసీటీవీ ఫుటేజ్‌లో బాలికను కామా ంధుడు తీసుకెళ్తున్న దృశ్యాలను గుర్తించారు. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.నార్సింగి పోలీస్ స్టేషన్ పరిధిలో గుండెల్ని పిండేసే ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. మానవత్వం అనే విషయాన్ని మంట కలుపుతూ కేవలం ఆరేళ్ల వయసున్న ఓ చిన్నారిపై అత్యాచా రం చేసి, ఆపై గొంతు నులిమి హత్య చేసిన ఉదంతం వెలుగులోకి వచ్చింది. సమాచారం మేరకు నార్సింగిలో నివసించే ఆరేళ్ల బాలిక ఆదివారం సాయంత్రం ఇంటి బయ ట ఆడుకుంటూ ఉంది.అయితే ఉనట్లుంది కనిపించకుండా పోయింది. చుట్టు పక్కల ఎంత వెతికినా ఆచూకీ లభించకపో వడంతో, ఆందో ళన చెందిన తల్లిదండ్రులు వెంటనే నార్సింగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. చిన్నారి అదృశ్యంపై పోలీసులు మిస్సిం గ్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

# సైబర్ నేరగాళ్ల ఉచ్చులో వృద్ధురాలు!

## నిర్మలా సీతారామన్ డీప్‌ఫేక్ ఫోటోలతో మోసం

## ఏకంగా రూ. 87.96 లక్షలు కొట్టేసిన మోసగాళ్లు



**హైదరాబాద్,మార్చి16:** సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులతో ప్రజల వద్ద నుండి డబ్బులు లాగేస్తున్నారు. తాజాగా దేశ కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఫోటోలు, వీడియోలనే వాడుకుంటూ కేటుగాళ్లు రెచ్చిపోయారు. డీప్ ఫేక్ సాంకేతికతతో సృష్టించిన నకిలీ వీడియోను చూసి నిజమని నమ్మిన ఓ వృద్ధురాలు ఏకంగారూ. 87.96 లక్షలు పోగొట్టుకున్న ఘటన మల్కాజిగిరిలో వెలుగుచూసింది. అసలేం జరిగిందన్న విషయానికి వెళితే.. బాధిత వృద్ధురాలు సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తుండగా, కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ స్టాక్ మార్కెట్ పెట్టుబడుల గురించి వివరిస్తున్నట్లు ఉన్న ఒక వీడియో ఆమె కంటపడింది. అది ఏఐతో సృష్టించిన నకిలీ వీడియో అని తెలియని ఆమె, సాక్షాత్తు మంత్రి గారే చెబుతున్నారు కదా అని నమ్మి ఆ వీడియో లింక్‌ను క్లిక్ చేశారు. లింక్ క్లిక్ చేసిన వెంటనే సైబర్ కేటుగాళ్లు రంగంలోకి దిగారు. బాధితురాలికి వాట్సాప్ కాల్స్ చేసి తాము పెద్ద ట్రేడింగ్ సంస్థ ప్రతినిధులమని పరిచయం చేసుకున్నారు.

# తాళ్లపల్లి గ్రామపంచాయతీలో రోడ్డు వివాదం ప్లాట్ యజమానుల ఆందోళన

**- ప్లాట్ కొనుగోలు చేసిన తర్వాత రోడ్డును కబ్జా చేశారంటూ ఆరోపణ- గ్రామపంచాయతీ, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోవాలని డిమాండ్**



షాబాద్ మార్చ్16 (ప్రజా దర్బార్) తాళ్లపల్లి గ్రామపంచాయతీ, రెవెన్యూ విలేజ్ మరియునాగర్ గూడ. బండోని వేణు ప్లాట్ కొనుగోలు చేసిన భూమి విషయంలో వివాదం తలెత్తింది. వేణు తెలిపిన వివరాల ప్రకారం, తాను తాళ్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్లాట్‌ను కొనుగోలు చేసే ముందు భూమి హద్దులు, రోడ్డు మార్గం తదితర అంశాలను నిర్ధారించుకుని కొనుగోలు చేసినట్లు తెలిపారు. అయితే తాను భూమి కొనుగోలు చేసిన తర్వాత పక్కనున్న భూమి యజమాని రోడ్డు లేదని చెప్పుతూ, అందరూ ఉపయోగించే రోడ్డును కబ్జా చేస్తున్నాడని ఆరోపించారు. సంబంధిత వ్యక్తి తాను ప్లాట్ కొనుగోలు చేసిన పట్టాదారు కుటుంబానికి చెందిన మేనమామ కొడుకు అని తెలిపారు. ఇదే రహదారి ద్వారా మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ కూడా వెళ్లిందని గతంలో నాగర్ గూడ గ్రామపంచాయతీ సర్పంచ్ ఆధ్వర్యంలో తాళ్లపల్లి కరెంట్ ఆఫీస్ ఎదుటి నుంచి కంకర రోడ్డు వేసి చివరి వరకు ఏర్పాటు చేసినట్లు వేణు పేర్కొన్నారు. ఈ రోడ్డును గ్రామస్థులు మరియు ప్లాట్ యజమానులు అందరూ ఉపయోగిస్తున్నారని చెప్పారు. అయితే ప్రస్తుతం ఆ వ్యక్తి రోడ్డుపై కడీలు వేసి దాన్ని తన సొంతం పొలంలో కలుపుకునే ప్రయత్నం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాడని, వివరణ అడిగితే, ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో నేను రోడ్డు విడవను" అంటూ దుర్భాషలాడుతున్నాడని బాధితుడు ఆరోపించారు. నేను 6 ఫీట్లుమరియు మాబావ 6 ఫీట్లువదులుతానని మొత్తం12 పీట్ల రోడ్డు అవుతుంది దానికి నేను సిద్ధంగానే ఉన్నాను. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు ఇంకా పరిష్కారం లభించలేదని చెప్పారు. గ్రామపంచాయతీ అధికారులు అడిగినప్పుడు కూడా "నా భూమి నా ఇష్టం... మా మామ భూమికి బాట లేదు, ఎవరు భూమి కొన్నారు వారిని అడగండి" అంటూ సమాధానం ఇస్తున్నాడని తెలిపారు. ప్లాట్ యజమానులందరూ కలిసి ఆ వ్యక్తి భూమిని అడగడం లేదని, అందరూ వెళ్లే రోడ్డును మాత్రమే ఇవ్వాలని కోరుతున్నామని తెలిపారు. అయితే ఆ వ్యక్తి రోడ్డుకు తనకు సంబంధం లేదని చెప్పి ఇబ్బంది పెడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు భూమి పరిస్థితిని పరిశీలించి తమకు తగిన న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. అలాగే సమస్యను పరిష్కరించేందుకు మీడియా మిత్రులు కూడా సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# మురుగో... మురుగు.... పరుగో... పరుగు...! ఇన్ముల్ నర్వ లో లోపించిన పారిశుధ్యం.

## చర్యలు చేపట్టని పంచాయతీ అధికారులు



కొత్తూరు, మార్చి 16 (ప్రజా దర్బార్): మురుగో... మురుగు... పరుగో... పరుగు అంటు ప్రజలు, పాదాచారులు, వాహనదారులు పరుగులు పెడుతున్నారు. కొత్తూరు మండలం లోని ఇన్ముల్ నర్వ గ్రామం సమీపంలో జెపి, దర్గాకు వెళ్లే దారిలో మురికి నీరు చేరి దుర్గంధమైన వాసనా వెదజల్లుతుంది. జిల్లా లోనే ప్రసిద్ధ పుణ్యక్షేత్రం హాజరత్ జహంగీర్ పీర్ దర్గాను సందర్శించేందుకు ఆదివారం, శుక్రవారం, గురువారం లో వేలాది మంది భక్తులు వస్తుంటారు. దర్గాను సందర్శించేందుకు వచ్చే భక్తులు యిదారి గుండా వెళ్ళాల్సిందే. నిలువ వున్న మురుగు నీరు వద్ద చెడు వాసన వస్తుండడంతో భక్తులు తీవ్ర అసహనానికి గురువుతున్నారు. ఈ మురుగు నీరుపై ఇగలు, దోమలు చేరడంతో జ్వరాలు, చర్మ సంబంధమైన వ్యాధులు వస్తున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.నిల్వ వున్న మురుగు నీరుపై చర్యలు తీసుకువాల్సిన గ్రామ పంచాయతీ అధికారులు నిమ్మకు నిరెత్తి నట్లుగా వ్యాహరిస్తున్నారనే విమర్శలు లేకపోలేదు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు, దర్గాకు వచ్చే భక్తులు కోరుతున్నారు.

# పారిశుధ్య కార్మికుల సేవలు అమూల్యం



పాలకీడు, ప్రజాదర్బార్,మార్చి16 గ్రామాలలో పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అత్యంత కీలకమని పాలకీడు సర్పంచ్ పల్లి సుజాత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పాలకీడు గ్రామపంచాయతీ ఆవరణలో సోమవారం పారిశుధ్య కార్మికులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ పల్లి సుజాత మాట్లాడుతూ గ్రామాలు,పరిశుభ్రంగా ఉండేందుకు పారిశుధ్య కార్మికులు నిరంతరం కష్టపడుతున్నారని చెప్పారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే నిజమైన సేవకులు పారిశుధ్య కార్మికులేనని కొనియాడారు. సమాజ ఆరోగ్యం, పరిశుభ్రత కోసం వారు చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు.ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలలో పారిశుధ్య కార్మికుల సేవలు మరింత కీలకమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మి సత్యం వార్డు మెంబెర్స్ జానీ, జ్యోతి, వెంకటయ్య, సునీత,రజిత, నాగమ్మ, కార్యదర్శి, రాజ్ కుమార్, గ్రామ ప్రజలు తదితరులు పాలుగోన్నారు.

# అక్రమణానికి గురవుతున్న దేవతల బావి స్థలం..! మున్సిపల్ అధికారులు అక్రమ నిర్మాణాలను ఆపాలి

## భారతీయ కిసాన్ సాంగు డివిజన్ ఇంచార్జ్ కవ్వవేణుగోపాల్ రెడ్డి





హుస్నాబాద్ మార్చి 16 ప్రజాదర్బార్హుస్నాబాద్ మున్సిపల్ పరిధిలో ఉన్నటువంటి ప్రభుత్వ భూమి సర్వేనెంబర్ 608 యందు అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్నారని, మున్సిపల్ అధికారుల యొక్క నిఘా లేకపోవడం వల్ల సిద్దిపేట్ రోడ్ దేవతల బాయి యందు బాల వికాస వాటర్ ప్లాంట్ ముందర అక్రమ కట్టడం జరుగుతున్న మునిసిపల్ అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదని, అలాగే 608 సర్వేనెంబర్ యందు 26 గంటల భూమి కలదు దానిని గతంలోనే మున్సిపల్ కమిషనర్ కు మరియు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెల్లిన దానికి బౌండరీ పెట్టకపోవడంతో అక్రమార్కులకు అడ్డగా మారిందని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇంచార్జ్ కవ వేణుగోపాల్ రెడ్డి ఆరోపించారు. కాబట్టి ఇప్పటికైనా మున్సిపల్ రెవెన్యూ అధికారులు పట్టించుకోని అక్రమ కట్టడాలు మరియు బోర్లు మరియు అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని,లేకుంటే పెద్ద ఎత్తున అఖిలపక్షాలను కలుపుకొని ఆందోళన చేపడతామని హెచ్చరించారు.

# మహాశివరాత్రి నుంచి శ్రీరామనవమి వరకు సేవాలాల్ దీక్ష -- మార్చి 19న శంకర్ లోద్ది నుంచి మహా పాదయాత్ర



సిర్పూర్ (యు) : ప్రజాదర్బార్ మార్చి 16 :
కెరామెరి జైనూర్: బంజారా సమాజ ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను విస్తరించేందుకు ప్రతి సంవత్సరం నిర్వహించే సేవాలాల్ దీక్ష ఈసారి కూడా భక్తి శ్రద్ధల మధ్య కొనసాగుతోంది. మహాశివరాత్రి రోజున భక్తులు సేవాలాల్ దీక్షను స్వీకరించి, శ్రీరామనవమి రోజున దీక్ష విరమించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరామెరి మండలంలోని శంకర్ లోద్ది పవిత్ర ప్రదేశం నుంచి మార్చి 19న మహా పాదయాత్ర ప్రారంభం కానుంది. కెరామెరి మండలానికి చెందిన దీక్ష గురువు దీక్ష గురు ప్రేమ్ సింగ్ మహారాజ్ తపస్సు చేసిన పవిత్ర స్థలం శంకర్ లోద్ది వద్ద నుంచి భక్తులు గులాబీ వస్త్రాలు ధరించి, "జై సేవాలాల్" నామస్మరణల మధ్య కాలినడకన మహా పాదయాత్రగా బయలుదేరుతారు. తెలంగాణతో పాటు మహారాష్ట్ర ప్రాంతాల నుంచి కూడా వేలాదిమంది భక్తులు ఈ పాదయాత్రలో పాల్గొంటారు. ఈ మహా పాదయాత్ర మహారాష్ట్ర రాష్ట్రంలోని వాషిమ్ జిల్లా, మనోరా మండలంలో ఉన్న బంజారా కాశీగా ప్రసిద్ధి చెందిన పోరాదేవి వరకు కొనసాగుతుంది. అక్కడ బంజారా సమాజానికి ఆరాధ్యదైవమైన సంత్ సేవాలాల్ మహారాజ్ సమాధి, సంత్ డాక్టర్ రామారావు మహారాజ్ సమాధి, జగదాంబ మాతా పురాతన ఆలయం ఉన్నాయి. మార్చి 26న భక్తులు అక్కడికి చేరుకుని ప్రత్యేక పూజలు, భజనలు నిర్వహించనున్నారు. సేవాలాల్ దీక్షలో పాల్గొనే భక్తులు కఠినమైన నియమాలు పాటిస్తారు. దీక్ష కాలంలో ప్రతిరోజూ చల్లని నీటితో స్నానం చేయడం, నేలమీద శయనం చేయడం, నిరాడంబర జీవనం గడపడం, మాంసాహారం, మద్యం వంటి అలవాట్లకు దూరంగా ఉండడం వంటి ఆచారాలను పాటిస్తారు. గులాబీ వస్త్రాలు ధరించి సేవాలాల్ నామస్మరణలతో భక్తులు తమ ఆధ్యాత్మిక సాధన కొనసాగిస్తారు పాదయాత్ర మార్గమంతా సేవాలాల్ భక్తులు, బంజారా సమాజ నాయకులు భక్తులకు నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తారు. పాదయాత్రలో పాల్గొనే భక్తులకు తాగునీరు, భోజనం, విశ్రాంతి ఏర్పాట్లు చేస్తూ సేవా కార్యక్రమాలు చేపడతారు. ఈ యాత్రలో పాల్గొనే భక్తుల సందడి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. పోరాదేవి చేరుకున్న అనంతరం శ్రీరామనవమి సందర్భంగా ప్రత్యేక పూజలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించి సేవాలాల్ దీక్షను ముగిస్తారు. బంజారా సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ, సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనల ప్రచారం లక్ష్యంగా ఈ మహా పాదయాత్ర ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. జై సేవాలాల్ నామస్మరణలతో భక్తుల ఆధ్యాత్మిక యాత్ర కొనసాగనుంది.

# అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపిన గొప్ప మహనీయుడు మాన్యశ్రీ కాన్షిరాం

**రాజ్యాధికార యుద్ధభేరి సభలో కాన్సీరామ్ కు నివాళులర్పిస్తున్న: ఇబ్రాశీ శేఖర్:**





ప్రజాదర్బార్, బాలాపూర్, మార్చి16: మాన్యశ్రీ కాన్షిరాం 92వ జయంతి సందర్భంగా మహేశ్వరం నియోజకవర్గం, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ప్లే గ్రౌండ్లో ఆదివారం రాత్రి బిఎస్పీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బహుజన రాజ్యాధికార యుద్ధభేరి మహాసభ నిర్వహించారు. బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు, బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ఇబ్రశీ శేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో ఏ రాజకీయ పార్టీ నాయకులు సాధించలేని విజయాలు సాధించిన గొప్ప వ్యక్తి మాన్యశ్రీ కాన్షిరాం అని అంబేద్కర్ ఆశయాలను ముందుకు నడిపిన గొప్ప నాయకుడు మహనీయుడు కాన్షిరామ్ అని స్పష్టం చేశారు. భారతదేశంలో అగ్రకులాలు మనువాదులు ధనవంతులు చూపుతున్న వివక్షత అంటరానితనానికి నిరక్షరాసులుగా నిరుపేదలుగా పెత్తందారి పార్టీలతో బహుజనులకు ఎప్పటికీ న్యాయం జరగదని ఓటు హక్కుతోనే రాజ్యాధికారాన్ని సాధించాలని కాన్షిరాం ఎప్పుడో చెప్పారని తెలిపారు. దేశంలో బడుగు బలహీన వర్గాలను అగ్రకులాల రాజకీయ నాయకులు అనాదిగా మోసం చేస్తున్నారని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ని ప్రత్యేక తెలంగాణ సెంటిమెంట్తో కేసిఆర్ రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలను మోసం చేశాడని ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో మోసం చేసిందంటూ రాజ్యాధికారం మన హక్కు అని ఓటు అనే ఆయుధాన్ని ముందుకు తీసుకెళుతున్న బహుజన సమాజ్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో శానిటేషన్ టాయిలెట్స్ మెయింటెనెన్స్ కి స్థానిక సంస్థల నుంచి బడ్జెట్ కేటాయించాలని దేవాదాయ భూములను భూమిలేని నిరుపేదలకు పంచాలని మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాన్ని 18 వేల నుండి 30 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ అతర్ సింగ్ రావు, స్టేట్ జోన్ ఇంచార్జ్ రవీందర్ నాయక్ అధ్యక్షులు దొడ్ల శ్రీనివాస, మహబూబ్నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలోని బహుజన్ సమాజ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# హనుమాన్ మాల ధరించిన విద్యార్థులను అనుమతించని స్కూల్ యాజమాన్యం

## కోపోద్రిక్తులైన మాలదారులు ఫర్నిచర్ ధ్వంసం





జగిత్యాల ప్రతినిధి మార్చ్ 16 (ప్రజా దర్బార్) జగిత్యాల జిల్లా మెట్‌పల్లి నిఖిల్ భారత్ స్కూల్ వద్ద సోమవారం నాడు ఉద్రిక్త వాతావరణం నెలకొంది వివరాల్లోకి వెళితే హనుమాన్ మాల ధరించి కొంతమంది విద్యార్థులను పాఠశాల యాజమాన్యం లోపలికి అనుమతించకపో వడంతో స్వాముల ధర్నా. నిర్వహించారు .పాఠశాల నియమ నిబంధనలు ఉన్నాయని చెప్పి విద్యార్థులను21 రోజులు పాఠశాలకు అనుమతించమని చెప్పడంతో కోపోద్రిక్తులైన విద్యార్థులు ఫర్నిచర్ ధ్వంసం చేశారు .ఈ ఘటనపై హనుమాన్ భక్తులు విద్యార్థుల తల్లిదండ్రులు బిజెపి నాయకులు పాఠశాల ఎదుట బైఠాయించి నిరసన తెలుపుతూ.యాజమాన్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారుయాజమాన్యం విద్యార్థులకు క్షమాపణ కోరి క్లాస్ రూములోకి అనుమతించాలని హనుమాన్ మాలదారులు కోరగా కరెస్పాండంట్ మహర్షి అడ్డుచెప్పడంతో మాలదారులు ఫర్నిచర్ ధ్వంసం చేశారు. దీంతో పోలీసులు చేరుకొని శాంతింప చేయగా దిగొచ్చిన యాజమాన్యం విద్యార్థులకు క్షమాపణ తెలిపి క్లాస్ రూమ్ లోకి అనుమతించడంతో ఆందోళన విరమించారు.

# హామీలను అమలు చేయాలని రెవెన్యూ డిటి కు వినతి పత్రం

బాన్సువాడ: నసురుల్లాబాద్,మార్చి 16 ప్రజాదర్బార్ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతా పార్టీ నాయకులు సోమవారం నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ బావయ్యకు వినతిపత్రం అందజేశారు.
ఈ సందర్భంగా మండల బీజేపీ అధ్యక్షుడు చందూరి హన్మాండ్లు యాదవ్ మాట్లాడుతూ ఎన్నికల ముందు రైతులకు ఆర్థిక సహాయం, మహిళలకు ఆర్థిక భరోసా, నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి, పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తామని కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిందని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హామీలను విస్మరించిందన్నారు. కళ్యాణ లక్ష్మి పథకంలో లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇవ్వాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం ప్రతి ప్రభుత్వానికి బాధ్యత అని, వెంటనే ఎన్నికల హామీలను అమలు చేసి ప్రజలకు న్యాయం చేయాలని పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
T.G.LTD యొక్క దక్షిణ విద్యుత్ పంపిణీ సంస్థ.
ఆపరేషన్ బంజారా హిల్స్ సర్కిల్
టెండర్ నోటీసు.12/2025-26 (పేపర్ నోటిఫికేషన్)
TGSPDCL టెండర్లను దాఖలు చేయాలని భావిస్తోంది మరియు (1) బంజారా హిల్స్ సర్కిల్ యొక్క హౌస్ కీపింగ్ & నిర్వహణ (2&3) సిటీ స్టోర్స్‌లో మెటీరియల్‌లను లోడ్ చేయడం & అన్‌లోడ్ చేయడం (4,14,15,16 &17) CBD గ్రీన్‌ల్యాండ్స్‌లోని 11KV వివిధ ఫీడర్లపై సరిదిద్దే పనులు (5,6,7,8 & 9) జదీణ గ్రీన్‌ల్యాండ్స్‌లో లైన్ AB స్విచ్‌లు & DTR\ సరిదిద్దడం (10) జదీణ గ్లాండ్స్‌లో 11KV SVS టెంపుల్ యొక్క ఇంటర్‌లింకింగ్ (11) LT SR నగర్‌లో 160KVA వద్ద అదనపు సర్క్యూట్‌లు (12) జదీణ గ్రీన్‌ల్యాండ్స్‌లో వివిధ రకాల కేబుల్ జాయింటింగ్ కిట్‌లను తయారు చేయడం (13) CBD గ్లాండ్స్‌లో 5 సంఖ్యల ప్రత్యేక ముతాను నిమగ్నం చేయడం (18) SR నగర్‌లో 70 చదరపు వీదీ కేబుల్ స్ట్రింగ్ చేయడం (19) 3 వే యొక్క సరిదిద్దడం CBD BHills & 5way RMU (20,21) జూబ్లీ హిల్స్ లో 2 DTR ల మార్పు (22,23) జూబ్లీ హిల్స్ లో పాత నిర్మాణాల స్థానంలో స్పన్ పోల్స్ నిర్మాణం (24,25,26,27,28,29,30,31,32,33 & 34) బంజారా హిల్స్ సర్కిల్ లోని గ్రీన్ ల్యాండ్స్ & బంజారా హిల్స్ డివిజన్ లో వివిధ పనుల హౌస్ కీపింగ్ & నిర్వహణ.
వివరణాత్మక మరియు మరిన్ని వివరాల కోసం, దయచేసి www.tgsouthernpower.org ని సందర్శించండి,
సూపరింటెండింగ్ ఇంజనీర్
R.O. No.:17060-PP/CL/ADVT/1/2025-26
ఆపరేషన్ బంజారా హిల్స్ సర్కిల్

## జెడ్పీహెచ్ఎస్ పాఠశాల కు సీసీ కెమెరాల అందజేత:సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్



వెల్దండ: మర్చి 16( ప్రజాదర్బార్ )మండల పరిధిలోని రాచూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల కు సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ సొంత ఖర్చులతో సీసీ కెమె రాలు అందజేశారు.సోమవారం సీసీ కెమెరాలను పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేశారు.సీసీ కెమెరాల ఏర్పాటును సర్పంచ్ గున్నేళ్ల శ్రీనివాస్ పరిశీలించారు.పాఠ శాల ఆవరణలో అసాంఘిక కార్యక్రమాలు జరగ కుండా సీసీ కెమెరాలు పని చేస్తాయని సర్పంచ్ అన్నారు.అదేవిధంగా మ ధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించా రు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు గోద ప్రేమ్ కుమార్ మల్లేష్ శ్రీను ప్రధాన ఉపా ధ్యాయు లు జంగయ్య ఉపాధ్యాయులు కిషన్ రావు మురళీ మనోహర్ జైపాల్ సురేష్ జనార్ధన్ అబ్దుల్లా తదితరులు పాల్గొ న్నారు.

## నూతన జిల్లా కలెక్టర్ ని సన్మానించిన ..ఎమ్మెల్యే



అలంపూర్ నియోజకవర్గం మార్చి 16, ప్రజా దర్బార్: జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు సోమవారం నూతన జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం ఎమ్మెల్యే అలంపూర్ నియోజకవర్గంలోని పెండింగ్ పనులపై పలు అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని మరియు వేసవికాలంలో గ్రామాలలో నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ గారు సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

## తంగళ్ళపల్లి పీహెచ్‌సీలో రేపు వైద్య నిపుణుల సేవలు -- ప్రజలు వినియోగించుకోవాలి




తంగళ్ళపల్లి, మార్చ్ 16(ప్రజా దర్బార్):రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)లో మార్చి 17, 2026న ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించ నున్నట్లు వైద్యాధికారి తెలిపారు.చిన్న పిల్లల వైద్య నిపుణులు, దంత వైద్య నిపుణులు, ఎముకల వైద్య నిపుణులు మరియు జనరల్ వైద్య నిపుణులు తంగళ్ళపల్లి పీహెచ్‌సీకి విచ్చేసి రోగులకు వైద్య సేవలు అందించనున్నారు.తంగళ్ళపల్లి పీహెచ్‌సీ పరిధిలోని గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగిం చుకుని తమ ఆరోగ్య సమస్యలకు వైద్యుల నుండి సలహాలు, చికిత్సలు పొందాలని వైద్యాధికారి కోరారు. అలాగే ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలను ఉ పయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తుల దాడి -గిరిజనుడు అర్జున్ మృతి

జైనూర్, ప్రజాదర్బార్ న్యూస్, మార్చి 16: కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పవర్‌గూడ గ్రామపంచాయతీ పరిధిలోని కాలేజీగూడ (రాంనగర్)లో గిరిజనుడు హత్యకు గురైన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. పవర్‌గూడకు చెందిన కురిసెంగ అర్జున్ (40) మృతుడిగా గుర్తించారు.స్థానికుల సమాచారం మేరకు అర్జున్ కూలి పనులు చేస్తూ జీవనం సాగించేవాడు. ఆదివారం రాత్రి కాలేజీగూడలో నిర్మాణంలో ఉన్న ఇంటి వద్ద గుర్తుతెలియని వ్యక్తులు అతనిపై బండరాళ్లతో దాడి చేసి హత్య చేసినట్లు తెలుస్తోంది. సోమవారం ఉదయం కాలనీవాసులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న జైనూర్ సిఐ రమేష్ పోలీసులతో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ఈ ఘటన స్థలాన్ని పవర్‌గూడ సర్పంచ్ తొడసం రాజేందర్‌తో పాటు పలువురు గ్రామస్థులు సందర్శించారు.



## సీఎస్పి పథకం

# విద్యుత్ ఉద్యోగులకు వరం

### ట్రాన్స్కో ఎస్ ఈ రాజేశ్వరరావు

నిజామాబాద్ మార్చ్ 15: ప్రజా దర్బార్ ప్రతినిధి: విద్యుత్ శాఖలో పనిచేస్తూ ప్రమాదవశాత్తు చనిపోయిన విద్యుత్ శాఖ ఉద్యోగి లైన్ ఇన్స్పెక్టర్ అసాడు శ్రీనివాస్ ప్రమాద బీమా చెక్కును నిజామాబాద్ ఎస్బిఐ వినాయక్ నగర్‌తీ వారి ఆధ్వర్యంలో ట్రాన్స్కో ఎస్సీ




రాజేశ్వరరావు మరియు డి . ఈ శ్రీనివాసరావు, ఎస్బిఐ మేనేజర్ కోలేటి మహేశ్వరరావు చేతుల మీదుగా వారి కుటుంబానికి చెక్కును అందజేయడం జరిగింది. విద్యుత్ శాఖలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు విద్యుత్ సి ఎస్ పి అకౌంట్ ఉన్నవారందరికీ ప్రమాదవశాత్తు ఉద్యోగి చనిపోతే వారి కుటుంబానికి కోటి రూపాయల నగదును ఇవ్వడం జరుగుతున్నది మరియు ప్రమాదవశాత్తు ఇతర అవయవాలు పనిచేయకపోయినా 80 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుంది మరియు నార్మల్ డెత్ అయితే వారికి 10 లక్షల వరకు ఇవ్వడం జరుగుతుంది అని సి ఎస్ ప ద్వారా ఆర్థికంగా ఎన్నో సదుపాయాలు ఉన్నాయని వారి తెలిపారు.. గతంలో ఎన్నో రోజుల నుంచి విద్యుత్ శాఖలో పని చేస్తున్న విద్యుత్ ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకాన్ని అమలు చేయాలని విద్యుత్ శాఖలో పనిచేస్తున్న ఉద్యోగులు యూనియన్లు ప్రభుత్వాలకు విన్నవించడం జరిగిందని, TGNPDCL CMD కర్నాటి వరుణ్ రెడ్డి జవీణ గా బాధ్యతలు చేపట్టగానే ఇట్టి సదుపాయాన్ని బ్యాంకుల ద్వారా ఏర్పరచుకొని విద్యుత్ ఉద్యోగుల కుటుంబాలలో వెలుగులు నింపడం ప్రతి ఒక్క విద్యుత్ ఉద్యోగి ఉ ద్యోగ సంఘాలు హర్ష వ్యక్తం చేయడం జరుగుతుంది ఇట్టి కార్యక్రమం లో SBI regional manager కోలేటి మహేశ్వర్ గారు గారు మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగులకు ఆర్థికంగా ఎటువంటి సమస్యలు ఉన్న CSP Account ద్వారా మీ ఆర్థిక సమస్యలన్నీ పరిష్కరించడం జరుగుతదని తెలియజే యడం జరిగినది ఇందులో ఇతర SBI బ్యాంక్ అధికారులు బదవత్ రవి , సోమేశ్వర్ రావు , అఖిలాండేశ్వరి విద్యుత్ ఉద్యోగ సంఘ నాయకులు రఘునందన్, గంగాధర్, సురేష్, గంగారాం నాయక్, చాంద్ పాషా,చంద్రశేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

## హామీలను తక్షణమే అమలు చేయాలని వినతిపత్రం

దండేపల్లి, మార్చి 16(ప్రజా దర్బార్) : కాంగ్రెస్ పార్టీ ఎన్నికలలో ఇచ్చిన హమిలను తక్షణమే అమలు చేయాలని కోరుతూ బిజెపి అధ్వర్యంలో తహసీల్దార్ రోహిత్ దేశ్ పాండే కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షుడు బందెల రవి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హామీలు ఇచ్చిదని, కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి, వృద్ధాప్య, వితంతు, దివ్యాంగులకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, పేదలకు గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమస్యల పరిష్కారం వంటి అనేక హామీలు అమలు చేయడం లేదని మండిపడ్డారు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారని



ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల బిజెపి అధ్యక్షుడు గోపతి రాజయ్య,ప్రధాన కార్యదర్శి పత్తిపాక సంతోష్, అనిల్ వర్మ ముత్తె, దార శేఖర్,ముత్తె వెంకటేష్, టేముకుమట్ల గురువయ్య పాల్గొన్నారు.

## రాఘవేంద్ర లిటిల్ హాన్స్ పాఠశాలలో

# విద్యార్థులకు ఫైర్ సేఫ్టీ అవగాహన



జన్నారం, మార్చి 16 (ప్రజాదర్బార్)జన్నారం మండలంలోని పొనకల్ గ్రామంలో గల రాఘవేంద్ర లిటిల్ హాన్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో అగ్ని ప్రమాదాలపై అవగాహన మరియు భద్రతా చర్యలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.
అగ్ని మాపక శాఖ వారోత్సవాల సందర్భంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జన్నారం మండల ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ విద్యార్థులతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదాల నివారణ, భద్రతా చర్యలు మరియు అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలో వివరంగా తెలియజేశారు. అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు భయపడకుండా సమయస్ఫూర్తితో ఎలా వ్యవహరించాలో సూచనలు ఇచ్చారు. అలాగే అగ్ని ప్రమాదం జరిగినప్పుడు వెంటనే సురక్షిత ప్రదేశానికి ఎలా వెళ్లాలి, ఫైర్ ఎక్స్టింగ్విషర్‌ను
ఎలా ఉపయోగించాలి, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు. ఈ అవగాహన కార్యక్రమం విద్యార్థుల్లో భద్రతపై బాధ్యతను పెంపొందించడంలో దోహదపడింది.ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర విద్యాసంస్థల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్, కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలి

### - సిపిఐ పార్టీ రాష్ట్ర నాయకులు కావలి నర్సింహా-కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసన.

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి16: కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా, గ్యాస్ సిలిండర్, నిత్యావసర వస్తువుల ధరలను అమాంతం పెంచినందుకు వ్యతిరేకంగా సిపిఐ ఆధ్వర్యంలో సిపిఐ మండల కార్యదర్శి కావలి సురేష్ అధ్యక్షతన ఇబ్రహీంపట్నం చౌరస్తాలో సోమవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు కావలి నర్సింహా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలపై తీవ్ర ఆర్థిక భారం మోపుతోందని తీవ్రంగా విమర్శించారు. గ్యాస్ సిలిండర్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతుండటంతో పేద, మధ్యతరగతి ప్రజలు జీవనం సాగించడం కష్టమవుతోందన్నారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం మొండి వైఖరి అవలంబించడం దురదృష్టకరమని అన్నారు. వెంటనే గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గించి, నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు, శ్రీకాంత్, కిరణ్, అభి అజయ్, రాజు, మధు, బిట్టు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.ఉప సర్పంచ్ ఎలుగూరి



నాగరాజు, వార్డు సభ్యులు మామిడి రామకృష్ణ, గుండు మహేంద్ర ప్రసాద్, కాసాని గోపి పశు వైద్యాధికారి డాక్టర్ అఖిల, పశువైద్య సిబ్బంది కర్ణాకర్ రెడ్డి నాగేశ్వరరావు, రమణమ్మ, మహేష్, గోవర్ధన్, తేజ, పశుపోషకులు బీరవెల్లి సుధాకర్ రెడ్డి, రెడ్డిపల్లి లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కోనాయిపల్లిలో ఉపాధి హామీ పనులు ప్రారంభం



దౌల్తాబాద్ మార్చి 16(ప్రజాదర్బార్) సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండలం కోనాయిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం పనులను గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ఉపాధి హామీ పథకం పనులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ పనుల ద్వారా గ్రామ ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు గ్రామంలో మౌలిక సదుపాయాలు మెరుగుపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఏ మహిపాల్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి మనోజ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## సాయి స్వస్థవెల్ నెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



జగిత్యాల, మార్చి16, (ప్రజాదర్బార్)జగిత్యాల మండలం చలిగల్ గ్రామంలో జగిత్యాల లోని సాయి స్వస్థవెల్ నెస్ సెంటర్ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంని నిర్వహించారు ఈ కార్యక్రమంలో డా. చింతా శ్రావణి డి యన్ బి జనరల్ మెడిసిన్ విచ్చేసినటు వంటి రోగులను పరీక్షించి తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జరిగిన వైద్య శిబిరంలో 51 మందికి షుగర్ పరీక్షలు బిపి పరీక్షలు తదితర పరీక్షలు నిర్వహించి, ఎన్‌సిడిలను నిర్మూలించడానికి ఉచిత మందులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ రోమన్, సామ ఉమాపతి , ఊటూరి శ్రీకాంత్ , ఉతూరి వాసు , ప్రభాకర్ నలమస్ , అశోక్ కోటగిరి నాగలింగం , శివ సునీత తదితరులు పాల్గొన్నారు

### నేరాల నియంత్రణకు అడ్డుకట్ట..

మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 16 :- మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ సూచనతో స్పందించిన గాలివారిగూడెం గ్రామ సర్పంచ్ నారెడ్డి కవితసుదర్శన్ రెడ్డి నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ కోసం మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామంలో 8 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.

## పారిశుద్ధ కార్మికులకు ఏక రూప దుస్తువులు పంపిణి

దామరగిద్ద: మండల్ మార్చి 16 (ప్రజా దర్బార్) ( దామరగిద్ద ): మండల పరిధిలోని ముస్తాపేట్ లో గ్రామ పంచాయతీ పారిశుద్ధ కార్మికులకు ఆ గ్రామ సర్పంచ్ సరస్వతి ఇకరూపదస్తులను పంపిణి చేసి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రంగా ఉండాలన్న గ్రామంలో అంటువ్యాధులు ప్రబలకుండా ఉండాలన్న పారిశుద్ధ కార్మికులు అంకిత భావంతో పనిచేయాలని అన్నారు.కార్యక్రమం లో ఉప సర్పంచు మహేందర్,మాజీ ఎంపీటీసీలు అంజిలయ్య గౌడ్, రోషలప్ప, మాజీ సర్పంచులు రంగయ్య గౌడ్,లాలప్ప,వార్డు మెంబర్లు రవి,భాస్కర్ గౌడ్,అశోక్ గౌడ్, వీరప్ప సార్,ఉసెనప్ప రాములు,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

ఫారం సంఖ్య INC-26

[కంపెనీల (నమోదు) నియమాలు, 2014లోని నియమం 30 ప్రకారం]

కంపెనీ యొక్క నమోదిత కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరొక రాష్ట్రానికి మార్చడానికి సంబంధించి, కేంద్ర ప్రభుత్వానికి సమర్పించే ప్రక్రియలో భాగంగా వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన

కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ప్రాంతీయ సంచాలకులు (Regional Director), ఆగ్నేయ ప్రాంతం

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13 ఉప-సెక్షన్ (4) మరియు కంపెనీల (నమోదు) నియమాలు, 2014లోని నియమం 30 ఉప-నియమం (5) క్లాజు (a) కు సంబంధించిన విషయంలో , మరియు

ఫింక్స్‌క్వేర్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్

కు సంబంధించిన విషయంలో కంపెనీల చట్టం, 2013 కింద నమోదు చేయబడిన మరియు తన నమోదిత కార్యాలయాన్ని 1-120/M/Y/913, ఫ్లాట్ నం. 913, వాయు బ్లాక్, మై హోమ్ నవద్వీప, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం-500081 వద్ద కలిగి ఉన్న కంపెనీ

--- పిటిషనర్

సాధారణ ప్రజలకు దీని ద్వారా తెలియజేయడమేమనగా: కంపెనీ తన నమోదిత కార్యాలయాన్ని "ROC హైదరాబాద్ పరిధి" నుండి "మహారాష్ట్ర రాష్ట్రంలోని ాజ ముంబై పరిధి"కి మార్చుకోవడానికి వీలుగా, 2026 జనవరి 30న జరిగిన అసాధారణ సాధారణ సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానం మేరకు, కంపెనీ యొక్క 'మెమోరాండం ఆఫ్ అసోసియేషన్'లో చేసిన మార్పులకు కేంద్ర ప్రభుత్వం నుండి ధృవీకరణ కోరుతూ, కంపెనీల చట్టం, 2013 లోని సెక్షన్ 13 కింద కేంద్ర ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలని కంపెనీ ప్రతిపాదిస్తోంది. కంపెనీ యొక్క నమోదిత కార్యాలయాన్ని మార్చడానికి ప్రతిపాదించిన మార్పు ద్వారా ఎవరి ప్రయోజనాలైతే ప్రభావితమయ్యే అవకాశం ఉ ందో, అటువంటి ఏ వ్యక్తి అయినా, తన ప్రయోజన స్వభావాన్ని మరియు వ్యతిరేకతకు గల కారణాలను పేర్కొంటూ ఒక అఫిడవిట్‌తో కూడిన తన అభ్యంతరాలను, ఈ నోటీసు ప్రచురించిన తేదీ నుండి పద్నాలుగు రోజులలోపు, కింది చిరునామాలో ఉన్న 'ప్రాంతీయ సంచాలకుల' (Regional Director) వారికి అందజేయవచ్చు. ఈ అభ్యంతరాలను MCA-21 పోర్టల్ (www.mca.gov.in) ద్వారా 'పెట్టుబడిదారుల ఫిర్యాదు ఫారం' (investor complaint form) దాఖలు చేయడం ద్వారా గానీ, లేదా స్వయంగా అందజేయడం ద్వారా గానీ, లేక రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా గానీ పంపవచ్చు. అదే సమయంలో, దరఖాస్తుదారు కంపెనీ యొక్క నమోదిత కార్యాలయ చిరునామాకు (క్రింద పేర్కొన్న విధంగా) ఒక నకలును కూడా పంపవలెను.

ప్రాంతీయ సంచాలకుల చిరునామా:కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఆగ్నేయ ప్రాంతం, 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టియన్నారం గ్రామం, హయత్ నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ.

దరఖాస్తుదారు కంపెనీ చిరునామా:1-120/M/Y/913, ఫ్లాట్ నం. 913, వాయు బ్లాక్, మై హోమ్ నవద్వీప, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం-500081.

ఫింక్స్‌క్వేర్ ఫిన్‌టెక్ ప్రైవేట్ లిమిటెడ్ తరపున

రాజేష్ మట్టా,
డైరెక్టర్
DIN: 10145675

# ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ రద్దు చేసే కుట్ర చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం..?

**- విద్యార్థుల పొట్ట కొట్టి ఉచిత పథకాలకు మళ్ళించే ప్రయత్నం-ప్రభుత్వానికి వంత పాడుతున్న విద్యా కమిషన్ చైర్మన్ సావుల ఆదిత్య , ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్**




హుస్నాబాద్ మార్చి 16 ప్రజా దర్బార్ కాంగ్రెస్ ప్రభుత్వం నియమించిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళిపై ఏబీవీపీ సిద్దిపేట జిల్లా కన్వీనర్ ఆదిత్య తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆకునూరు మురళి ఆధ్వర్యంలో విద్యా కమిషన్ వేయడంపై ఏబీవీపీ అభ్యంతరం వ్యక్తం చేస్తోందన్నారు. ఆకునూరి మురళి ఆధ్వర్యంలోని కమిషన్ ద్వారా నివేదిక తెప్పించుకుని ప్రభుత్వం ఏం సాధించిందని విరుచుకుపడ్డారు, సీఎం రేవంత్ రెడ్డి ద్వంద్వ విధానం అవలంభిస్తున్నారని, లొంగిపోయిన మావోయిస్టులను పిలిచి ప్రోత్సహిస్తున్నారని, అర్బన్ నక్సలైట్ భావజాలమున్నవారిని కమిటీలు, కమిషన్లలో స్థానం కల్పిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ను గెలిపించాలని తెలంగాణ వ్యాప్తంగా బస్సుయాత్ర చేసిన ఆకునూరు మురళిని విద్యా కమిషన్ కు చైర్మన్ గా ఎలా నియమిస్తారన్నారు ఏ పార్టీకి సంబంధం లేని తటస్థంగా ఉన్న వ్యక్తులను విద్యా కమిషన్ కు చైర్మన్ గా నియమించాలన్నారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్త అయిన ఆకునూరు మురళిని విద్యా కమిషన్ చైర్మన్ పదవి నుండి తొలగించాలన్నారు విద్యా కమిషన్ లో విద్యావేత్తలు ఉండాలి కానీ కాంగ్రెస్ కార్యకర్తలు ఉండకూడదన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు విద్యా కమిషన్ లో ఉంటే ఇలాంటి రిపోర్టులే వస్తాయన్నారు రాష్ట్రంలో విద్యా వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని, విద్యాశాఖకు దిక్కులేదని ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్ రెడ్డి తీరుపై ఫైర్ అయ్యారు. "విద్యా కమిషన్ లో అసలు విద్యావేత్తలు ఉన్నారా? కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ఓ అర్బన్ నక్సలైట్, ఇలాంటి వారి ఆధ్వర్యంలో కమిషన్ వేసి ప్రభుత్వం ఏం సాధిస్తుందన్నారు స్కూళ్లలో కనీసం చాక్ పీసులకు పైసల్లేవు.. స్కావెంజర్లు లేక అల్లాడుతున్నాయి. పిల్లలకు కనీసం త్రాగునీరు కూడా ప్రభుత్వం అందించడం లేదన్నారు ఈ సమస్యలకు పరిష్కారం చూపకుండా... టీచర్ల జీతాలు తగ్గించాలని, స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రద్దు చేయాలని సిఫారసు చేయడం సిగ్గుచేటన్నారు ఎవరినీ సంప్రదించకుండా ఏసీ గదుల్లో కూర్చుని రాసిన నివేదిక అది. దాన్ని తీసుకెళ్లి చెత్తబుట్టలో వేయండి అని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ ఉ సిద్దిపేట నగర కార్యదర్శి పరశురామ్, నగర సంయుక్త కార్యదర్శి రాకేష్, యోగేష్, గణేష్ జోనల్ ఇంచార్జి శ్రావణ్, మహిళ కన్వీనర్ మృదులయ, కళాశాల కార్యదర్శి కార్తీక్, కళాశాల ఉపాధ్యక్షులు నితిన్, కౌశిక్, ప్రశాంత్, కార్యవర్గ సభ్యులు జేశ్వంత్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఆపాలి.సిపిఎం మండల కార్యదర్శి బుట్టి బాలరాజు






ప్రజా దర్బార్ కందుకూర్ మార్చి 16 రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని కందుకూరు మండల్ అక్రమ అరెస్టులను ఖండించండి ఈరోజు సిఐటియు రాష్ట్ర కమిటీ పి లుపులో భాగంగా అంగన్వాడీ టీచర్లు చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా సిఐటియు నాయకులను సిపిఎం పార్టీ నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడానికి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుట్టి బాలరాజ్ తీవ్రంగా ఖండించారు అంగన్వాడీ టీచర్లు తమ న్యాయమైన డిమాండ్లపై పరిష్కారం కోసం ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా రాష్ట్రవ్యాప్తంగా సిఐటి నాయకులను అంగన్వాడీ టీచర్లను హౌస్ అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించడం పోలీసులు అడ్డుపెట్టి ఉద్యమాలను అని చి.పెట్టడం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అరెస్టుల పర్వం.కొనసాగించింది కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆశా వర్కర్లు టిఆర్ఎస్ ప్రభుత్వం. హయాంలో స్థానిక ఎమ్మార్వో కార్యాలయం ముందు టెంటు వేసుకొని మండల కేంద్రాల్లో 45 రోజులు దీక్షలు నిర్వహించగా వారిటేంట్ల వద్దకు వచ్చి కేసీఆర్ పాలన నియంత. పాలన అని కార్మికుల బాధలు కేసీఆర్ ను. గద్దె దించితే.కాంగ్రెస్ను. గెలిపిస్తే. కార్మికుల భాదలు పోతాయని.కాంగ్రెస్ ప్రభుత్వం గనుక అధికారంలోకి వస్తే వచ్చిన సంవత్సరంలోపే ప్రతి ఒక్క కార్మికుని పర్మినెంట్ చేస్తామని జీతభత్యాలు పెంచుతామని 18,000 జీతం కల్పిస్తామని ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పిస్తామని కార్మికుల సేవలు గుర్తించి వారికి సరైన ప్రాధాన్యత కల్పిస్తామని. కాంగ్రెస్.పార్టీని గెలిపిస్తే. ఇచ్చిన హ మీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచి మూడో సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఇప్పటివరకు ఏ ఒక్క సమస్య పరిష్కరించకపోగా అంగన్వాడీలకు స్మార్ట్ సెంటర్ అని పోటీ సెంటర్లను తీసుకువచ్చి కార్మికుల పొట్టలు కొట్టే విధానాన్ని తీసుకువస్తుందని వారి జీతభత్యాలు పెంచకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సర్వేల పేరుతో అనేక రకాల సేవలను చేయించుకుంటూ కార్మికులపై నిర్బంధ ఖండం ఉపయోగిస్తుందని వీటన్నిటికీ వ్యతిరేకంగా గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయనందున. ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని. మా హక్కులను కాపాడుకోవాలని. ఈరోజు చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా కందుకూరు మండల కార్యదర్శి బుట్టి బాలరాజును అదేవిధంగా సిఐటియు మండల కన్వీనర్ వడ్డీరపు శ్రీనివాసులు అరెస్ట్ చేసి చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లకుండా చేయడానికి ప్రశ్నించే గొంతుకలను పోలీసులతో అనుచాలని చూడడం అవివేకమని ఇలాగే నిర్బంధ కాండ కొనసాగిస్తే కేసీఆర్ ప్రభుత్వానికి పట్టిన గతి రేవంత్ రెడ్డి. ప్రభుత్వానికి.కూడా పడుతుందని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఎన్నికల్లో ఇచ్చిన హామీల ను అన్ని.నెరవేర్చాలని వారు ప్రభుత్వానికి. డిమాండ్ చేశారు.

# కేంద్ర ప్రభుత్వం రూపొందించి అమల్లోకి తెస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ని తక్షణమే రద్దు చేయాలి




గోదావరిఖని టౌన్, మార్చి16(ప్రజాదర్బార్):లిఈరోజు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టీ యూ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నాలుగు లేబర్ కోడ్స్ ,ను తక్షణమే పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సుమారు రెండు గంటల పాటు ధర్నా చేసి కలెక్టర్ గారికి డిమాండ్స్ తో కూడుకున్న వినతిపత్రాన్ని ఇవ్వడం జరిగింది. అనంతరం లిఐ ఎఫ్ టీ యు రాష్ట్ర అధ్యక్షుడు ఐ కృష్ణలి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ ను 2019-20 మధ్యకాలంలో పార్లమెంట్ చేత ఆమోదింప చేసుకొని 2025 నవంబర్ 1న నోటిఫై చేసిందని నోటిఫై చేసిన కోడ్స్ ను 2026 ఏప్రిల్ ఒక నుండి అమల్లోకి తెస్తామని ప్రకటించిందని ఈ పరిస్థితుల్లో దేశ కార్మిక వర్గం తో పాటు తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైవని వారి మౌలిక హక్కులు అనడానికి దోహదం చేసే లేబర్ కోడ్స్ ను పూర్తిస్థాయిలో వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఈ మేరకు డిమాండ్ చేశారు. ఈనెల 16 నుండి ప్రారంభమయ్యే రాష్ట్ర అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రంలో లేబర్ కోడ్స్ ను అమలు చేయమని తీర్మానం చేసి కేంద్రానికి కార్మిక మంత్రిత్వ శాఖకు పంపాలని ఐఎఫ్టియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిందన్నారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉన్న కార్మిక చట్టాలలో 29 రకాల కార్మిక చట్టాలను క్రోడీకరించి నాలుగు లేబర్ కోర్సును రూపొందించిన విషయం తెలిసిందేనని లేబర్ కోడ్స్ అమల్లోకి వస్తే గత చట్టాల్లో ఉన్న అరాకొర కార్మిక వర్గ ప్రయోజనాలు సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందకుండా పోతాయని కార్మికుల మౌలిక జీవనాధార హక్కులైన కనీస వేతనం, సమాన పనికి సమాన వేతనం, 8 గంటల పని దినం సమ్మె చేసే హక్కు యూనియన్లు ఏర్పాటు చేసుకునే హక్కు యాజమాన్యంతో కానీ ప్రభుత్వంతో కానీ నెగోషియేషన్ జరిపే హక్కులకు దూరమయ్యే ప్రమాదం తీవ్రంగా పొంచి ఉందని కోట్లాదిమంది కార్మికులు లేబర్ కోడ్స్ వలన కార్మికుల జాబితా నుండి తొలగించబడతారన్నారు. కార్మికులు వారి పని స్థలాల్లో తగిన రక్షణ భద్రత లేక అనేకమంది మృత్యువాత పడుతున్న విషయం తెలిసిందే పాత చట్టాల్లో ప్రమాదకరమైన పరిశ్రమల్లో తనిఖీ వ్యవస్థ ద్వారా పర్యవేక్షణ ఎప్పటికప్పుడు ఉంటూ వచ్చిన కానీ అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటువంటి పరిస్థితుల్లో ఉన్న అరకు పర్యవేక్షణకు ఉన్న తనిఖీ వ్యవస్థను ఎత్తివేసారని వేతనాల చెల్లింపు, కనీస వేతనం అమలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్న రాజ్యాంగ నిర్దేశపు ఆదేశాన్ని సుప్రీంకోర్టు తీర్పును బేకాతర చేస్తున్న పరిస్థితుల్లో రూపొందించిన వేతన కోడు ఈ పరిస్థితులకు మరింత తోడు తోడ్పాటు అందిస్తుందనీ అందువలన కార్మిక వర్గ ప్రయోజనాలకు వ్యతిరేకమైన ఈ లేబర్ కోడ్స్ ను కేంద్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా కేంద్ర ప్రభుత్వం మీద తగిన స్థాయిలో ఒత్తిడి తీసుకురావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమానికి ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఈ నరేష్ , ప్రధాన కార్యదర్శిబి అశోక్, ఉపాధ్యక్షులు చిలుక శంకర్ ,ఐ రాజేశం, ఎం దుర్గయ్య,ఎం కొమరయ్య, అరుణోదయ రాష్ట్ర నాయకులు బతుకుల రాజన్న,డీ బుచ్చమ్మ,డి రాజేశం, ఎం కాంతయ్య, కే ఎల్లయ్య, పెరిక వెంకటస్వామి, ఆర్ రాయమల్లు, శోభన్ బాబు, కే మల్లేష్ , ప్రేమ్ కుమార్ దితరులు పాల్గొన్నారు.

## సిపిఐ ఆధ్వర్యంలో

# డోనాల్డ్ ట్రంప్ దిష్టిబొమ్మ దహనం





లక్ష్మి దేవిపల్లి మార్చి 16 ప్రజా దర్బార్ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ యుద్ధోన్మా దిని,ఇరాన్‌పై అమెరికా,ఇజ్రాయెల్‌లది యు ద్ధోన్మాదమని,ఈ చర్యలు ప్రపంచ శాంతిని తీవ్రంగా విచ్ఛిన్నం చేస్తున్నాయని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం విమ ర్శించారు.

సీపీఐ జాతీయ సమితి పిలుపు మేర కు దేశవ్యాపిత నిరసన కార్యక్రమాల్లో భాగంగా సోమవారం సిపిఐ ఆధ్వర్యంలో పాల్వంచలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ దిష్టిబొ మ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముత్యాల మాట్లాడు తూ ప్రపంచ దేశాల మధ్య యుద్ధ మేఘాలు కమ్ముకుంటు న్నా కేంద్రం మౌనం వహించడం శోచనీయమని, అమెరికా ఒత్తిళ్లకు లొంగి కేంద్ర ప్రభుత్వం ఊడి గం చేస్తోందని మండిపడ్డారు. భారత ప్రభుత్వ ఆహ్వానం మేరకు నావికా విన్యాసాలకు వచ్చి వెళుతున్న ఇరాన్ నౌకను దేశ సముద్ర తీరంలో అమెరికా కూల్చివేస్తే కేంద్ర ప్రభుత్వం కనీసం ఖండించకపోవడం సిగ్గుచేటని,160 మంది పిల్లలను బలి తీసుకున్నప్పుడు అమెరికా ఒత్తిడితో మాట్లాడకుండా మోకరిల్లడం దేశ సార్వభౌమాధికారానికి భంగకరమని విమ ర్శించారు. దేశ ప్రయోజనాలను అగ్రరాజ్యానికి తాకట్టు పెడుతున్నారని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ వైఫల్యంతో సామాన్యుడిపై ధరల భారం పెరుగుతోందని,గ్యాస్ ధరలను విపరీ తంగా పెంచి సామాన్యుల వంటింటి పై మోయ లేని భారాలు మోపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశా న్ని తాకుతున్నా కేంద్రం పట్టించుకోకపోవడం దురదృష్టకరమని,కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ సామాన్యుడి నడ్డి విరుస్తున్నారని విమ ర్శించారు. పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే ఉపసంహరించుకోవాలని,ధరల పెరుగుదలను నియంత్రించడంలో విఫలమైన కేంద్ర ప్రభుత్వం తక్షణమే దిద్దుబాటు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. సామ్రాజ్య వాద దేశాలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం చేస్తున్న కుట్రలను ప్రపంచ దేశాలన్నీ ఏకమై తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్ర మంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అడు సుమిల్లి సాయిబాబా ఉప్పుశెట్టి రాహుల్, మున్సిపల్ కార్పొరేటర్ గుర్రం వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు అన్నారపు వెంకటే శ్వర్లు, నిమ్మల రాంబాబు,ఇట్టి వెంకట్రావు శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వ రరావు, గౌతమి కృష్ణ వల్లపు యాకయ్య వై. ఎస్ గిరి ఉప్పుశెట్టి సునీల్, మద్దినేని నాగమణి, వగ్గల పద్మ, ఎస్.ఏ రెహమాన్, కోరే కృష్ణ, కాసర్ల రామారావు, బార్ల వెంకటరత్నం, హైమద్ జానీ, నామ పండు,రవీందర్,బాబురావు,గాజుల సత్యనారాయణ, బిక్కులాల్, అమీర్, వెంకటే ష్, అంబడిపూడి నరేంద్ర, అద్దంకి బాబు, కాకా టి రాజేష్, భట్టు శంకర్, కోమటి శ్రీను,అల్లి వెంక టేశ్వర్లుతదితరులు పాల్గొన్నారు

# ముస్లింలకు రంజాన్ తోఫా కిట్ల పంపిణీ




మరిపెడ ప్రజా దర్బార్ మార్చి 16:- ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్ల పంపిణీ కార్యక్రమంకొనసాగుతోంది. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ సూచనలతో మరిపెడ మున్సిపాలిటీ నాలుగవ వార్డులో ముస్లిం లకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నాయకులు నూకల అభినవ రెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, శ్రీపాల్ రెడ్డి, నాలుగో వార్డ్ కౌన్సిలర్ మెరుగు రాము,అంబరీష చేతుల మీదుగా ముస్లిం సోదరులకు రంజాన్ తోఫా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రంజాన్ మాసం ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసమని, ఈ సమయంలో ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రార్థనలు చేసే ముస్లిం సోదర సోదరీమణులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రంజాన్ తోఫా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. రంజాన్ పండుగను శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,మాజీ వార్డు సభ్యులు గుండగాని వెంకన్న,మైనార్టీ నాయకులు యాకుబ్ పాషా,గుంటి రవి తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నిరోధిక టీకాలను వేయించాలి

## జిల్లా కలెక్టర్ కె. హరిత




మార్చి:16 ఆసిఫాబాద్( ప్రజాదర్బార్ )జిల్లాలో పశువుల యజమానులు, పశువులకు ఉచితంగా గాలికుంటు నిరోధక టీకాలను వేయించాలని కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం రోజున వాంకిడి మండలం బంభార గ్రామములో జిల్లా పశు వైద్య పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంపూర్ణత అభియాన్ లో భాగంగా జాతీయ వ్యాక్సినేషన్ డే కార్యక్రమానికి జిల్లా పశు వైద్యుడ పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవి తో కలిసి కలెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతు పశువులు,మనకు సంపద, ధనం వాటి ఆరోగ్యంపై ప్రతి రైతు దృష్టి సాధించాలన్నారు. వ్యవసాయానికి పశువులు ఎంత ఉపయోగపడతాయో వాటిని కాపాడుకోవడం కూడ మన అందరి బాధ్యత, అన్నారు. ఈ గ్రామంలో సుమారుగా 4000 పైబడి పశువులు ఉన్నందున ఈ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని, గాలికుంటు వ్యాధి, అంటువ్యాధి లాంటిదని వాటిని నిర్మూలించడం ధ్యేయమని తెలిపారు. జిల్లాలో 100% గాలికుంటూ నిరోధికా టీకాల కార్యక్రమాన్ని పూర్తిచేయాలన్నారు. అనంతరం వాంకిడి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ సంపూర్ణత అభియాన్ -2 ఓ లో భాగంగా జాతీయ టికా దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాంతో కలిసి 9 నుండి 14 సంవత్సరాల లోపు బాలికలకు హెచ్. పి వి వ్యాక్సిన్ అందించే కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులో బాలికలకు గర్భాశయ క్యాన్సర్ వ్యాధులకు దూరంగా ఉండడానికి ఈ టీకా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, సిబ్బంది, ప్రజలు, బాలికలు, సంబంధిత, అధికారులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులు నిషేధించాలి

**తహసిల్దార్ కు బిజెపి నాయకులు వినతి...**

కాల్వశ్రీరాంపూర్,మార్చి16(ప్రజాదర్బార్):రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా గ్రామాల్లో విచ్చలవిడిగా వెలిసిన బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని బిజెపి శ్రేణులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం బిజెపి నాయకులు కాల్వ శ్రీరాంపూర్ తహసిల్దార్ జగదీశ్వరరావు కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ..గ్రామాల్లో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు ఏర్పడడంతో యువత మద్యానికి బానిసై జీవితాలను అస్తవ్యస్తం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో రాత్రి 12 దాటిన కూడా బెల్ట్ షాపులో మద్య విక్రయించడంతో సేవించిన యువత రోడ్లపైకి వచ్చి మద్యం బాటిలను పగలగొడుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. యువత చదువుకు దూరమై భవిష్యత్ అంధకారంగా మిగిలిపోతుందని,దీంతో కన్న తల్లిదండ్రులకు శోకాన్ని మిగులుస్తోందన్నారు. వెంటనే గ్రామాల్లో ఎలాంటి అనుమతి లేకుండా నడిపిస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను డిమాండ్ చేశారు. లేనిచో తెలంగాణ ఉద్యమ తరహాలో మేధావులు,మహిళా సంఘాలు,నిరుద్యోగులు,విద్యావంతులతో మరో ఉద్యమం చేపడతామని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు.

## పబ్లిక్ నోటీసు

ప్రజలందరికీ తెలియజేయునది ఏమనగా,నా క్లయింట్ శ్రీ కాంటేకర్ రాజు,తండ్రి పేరు జహంగీర్, వయస్సు **37** సంవత్సరాలు,ఉద్యోగం ప్రైవేట్ ఉద్యోగి,నివాసం ఇంటి నెం. **3-102/2**, గుడూరు గ్రామం,బీబీనగర్ మండలం,యాదాద్రి-భువనగిరి జిల్లా గలవారు.వారి ఇంటి ఆస్తికి సంబంధించిన అసలు రిజిస్టర్డ్ సేల్ డీడ్ పత్రాలు క్రింది వివరాల ప్రకారం పోగొట్టుకున్నారు:

1. డాక్యుమెంట్ నెం. **2499/2007**,తేది **14-02-2007**,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం -- భువనగిరి. 2. డాక్యుమెంట్ నెం. **540/1985**,తేది **19-03-1985**,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం -- భువనగిరి

పై పత్రాలు ఇంటి నెం.**3-102/2**,గూడూరు గ్రామం,బీబీనగర్ మండలం, యాదాద్రి-భువనగిరి జిల్లా గల గృహ ఆస్తికి సంబంధించినవి.

నా క్లయింట్ తమ ఇంటి నుండి చౌటుప్పల్‌కు L&T ఫైనాన్స్ బ్రాంచ్‌కు బైక్‌పై వెళ్తుండగా మార్గమధ్యంలో పై అసలు పత్రాలు పోయినట్లు తరువాత తెలిసింది.

ఎవరైనా వ్యక్తులకు పై పత్రాలు దొరికిన పక్షంలో అవి నా క్లయింట్ కి లేదా క్రింద సంతకం చేసిన న్యాయవాదికి అందజేయవలెను. అలా అందజేసిన వారికి తగిన బహుమతి ఇవ్వబడును.లేకపోతే పై పత్రాలను ఎవరైనా దుర్వినియోగం చేసినట్లయితే,ఆ వ్యక్తులపై నా క్లయింట్ చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకునే హక్కును కలిగి ఉంటారు.

శెట్టిగారి. శ్రీకాంత్
అడ్వకేట్
ఆఫీస్: **3-1-106**,సంతోష్ నగర్,
భువనగిరి -- **508116**,
యాదాద్రి-భువనగిరి జిల్లా
సెల్: **9391099207**

స్థలం: భువనగిరి
తేది: **16-03-2026**

# లీప్ స్పేస్ పై గీతంలో శిక్షణ...

## - ప్రధాన వక్తగా పాల్గొన్న ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలికా వర్మ



పటాన్ చెరు, మార్చి 16, (ప్రజాదర్బార్): గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని విజ్ఞాన వనరుల కేంద్రం (కే.ఆర్.సీ. లేదా గ్రంథాలయం) ఆధ్వర్యంలో సైన్స్ డైరెక్ట్ ఏఐ సాధనం, లీప్ స్పేస్ పై ఒకరోజు ఆన్ లైన్ శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. పరిశోధకుల పండిత సాహిత్యాన్ని మరింత సమర్థవంతంగా కనుగొని, విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో దీనిని ఏర్పాటు చేశారు. ఎల్సెవియర్ కస్టమర్ సక్సెస్ మేనేజర్ శివాలికా వర్మ ఈ కార్యక్రమంలో ప్రధాన శిక్షకురాలిగా వ్యవహరించారు. అధునాతన సాహిత్య ఆవిష్కరణ, పరిశోధన అంతర్దృష్టులు, విద్యా సహకారం కోసం సైన్స్ డైరెక్టర్ ఏఐ ఆధారిత ప్లాట్ ఫామ్ లీప్ స్పేస్ ను ఉపయోగించడంపై ఆమె ఆచరణాత్మక మార్గదర్శకత్వాన్ని అందించారు. ఇందులో భాగంగా, లోతైన పరిశోధన అంతర్దృష్టులను రూపొందించడానికి స్కోపస్ డేటా, సైన్స్ డైరెక్టర్ పూర్తి-టెక్ట్స్ వనరులను ఈ సాధనం ఎలా ప్రభావితం చేస్తుందో ఆమె వివరించారు. అంశాలను అన్వేషించడం, నిపుణులను కనుగొనడం, నిధుల లభ్యత వంటి కీలక అంశాలు ఈ శిక్షణలో ఉన్నాయి. ఇవి పరిశోధకులు వర్ధమాన పరిశోధనా రంగాలను అన్వేషించడానికి, అలాగే సహకార, నిధుల అవకాశాలను గుర్తించడానికి వీలు కల్పిస్తాయి. అంశాల అన్వేషణలో భాగంగా, సాలిడ్-స్టేట్ బ్యాటరీ టెక్నాలజీలో పరిణామాలు, మానవ ఆరోగ్యంపై మైక్రోప్లాస్టిక్ ల ప్రభావం చుట్టూ తలెత్తుతున్న ప్రశ్నలు, సీఆర్ఐఎస్పీఆర్ జన్యు సవరణలో ఇటీవలి పురోగతులు, చర్చలు వంటి ప్రస్తుత పరిశోధనాంశాలను ఆమె వివరించారు. జనరేటివ్ ఏఐ భద్రత, పీఎఫ్ఏఎస్ కాలుష్యం, నివారణ, అలాగే భారీ భాషా నమూనాల (ఎల్ఎల్ఎం) మూల్యాంకన పరిశోధన వంటి రంగాలలో అగ్రశ్రేణి రచయితలు, పరిశోధకులను గుర్తించడంపై శివాలికా మార్గనిర్దేశం చేశారు. ఇచ్చే సంభావ్య గ్రాంట్లను, మైక్రోప్లాస్టిక్స్, మానవ ఆరోగ్యంపై అధ్యయనాలు, ఓపెన్ సైన్స్, పరిశోధన మౌలిక సదుపాయాలను ప్రోత్సహించే చొరవలను గుర్తించడంలో పరిశోధకులకు సహాయపడే 'ఫైండ్ ఫండింగ్ ఫీచర్'ను కూడా ఆమె వివరించారు. తొలుత, గీతం చేపడుతున్న పరిశోధనా ప్రాజెక్టులకు ఎల్స్ వియర్ ఎలా మద్దతు ఇస్తోందీ ఆ సంస్థకు చెందిన ప్రణవ్ శుక్లా వివరించారు. గీతంలోని వివిధ విభాగాల అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు ఈ కార్యక్రమంలో చురుకుగా పాల్గొన్నారు. కే.ఆర్.సీ. డైరెక్టర్ ఎస్.పి.ఏ. బాలసుబ్రమణియన్, ఉప గ్రంథపాలకుడు కె. రామకృష్ణల పర్యవేక్షణలో ఈ ఆచరణాత్మక ఆన్ లైన్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించగా, సహాయ గ్రంథపాలకుడు కె. దుర్గాప్రసాద్ సమన్వయం చేశారు.

### రైతులకు కొరత లేకుండా

# విత్తనాలు, ఎరువుల సరఫరా చేయాలి

## -వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి--డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పక్కాగా నిర్వహించాలి.

జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16 (ప్రజా దర్బార్): రైతులకు అవసరమైన విత్తనా లు,ఎరువులు కొరత లేకుండా సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ఆదేశించా రు.సోమ వారం జిల్లా కేంద్రంలోని శివ శంకర్ ఆగ్రో ట్రేడర్స్ ఫర్టిలైజర్స్ షాప్ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం వారికి పెద్దపీట వేస్తోందన్నారు. ఎరువుల స్టాక్ వివరా లను ప్రతి రోజూ బోర్డుపై స్పష్టంగా ప్రదర్శించాలని, స్టాక్ బోర్డు ప్రకారం కచ్చితంగా నిల్వలు ఉండాలన్నారు. స్టాక్ లెక్కలలో తేడా వస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. స్టాక్ వివరాలను ఖచ్చితంగా రిజిస్టర్‌లో నమోదు చేయాలనీ, ఎరువుల ధరలు ప్రభుత్వ నియమాల ప్రకారం ఉండాలన్నారు. అన్ని విక్రయాలు ఈ - పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా ఎరువుల అమ్మకాలు జరగకూడదని పేర్కొన్నారు. వ్యవసా య శాఖ అధికారులు తరచూ పెస్టిసైడ్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, రైతు లకు ఎరువుల కొరత ఏర్పడకుండా క్షేత్ర స్థాయిలో తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ బస్తీ దవాఖానాను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ప్ర భుత్వ ఆసుపత్రుల్లో వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ నాణ్య మైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఇక్కడ నిల్వచేసిన మందులు, వైద్య సామగ్రిని సెంట్రల్ డ్రగ్ స్టోర్‌కు తరలించాలని ఆదేశించారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99




రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగం గా ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆసుపత్రి లోపల, పరిసర ప్రాంతాల్లో ఎప్పటి కప్పుడు పరిశుభ్రంగా ఉండేలా ప్రత్యేక శ్రద్ధ తీసు కోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సిబ్బందికిసూచించారు .అంతకుముందు గోనుపాడు శివారులో కలెక్టర్ పొలా లను సందర్శించి పంటల స్థితిగతులను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మాట్లాడారు. డిజిటల్ క్రాప్ సర్వే, ఫార్మర్ రిజిస్ట్రేషన్ పకడ్బందీగా చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వీరప్ప, మండల వ్యవసా యాధికారి ప్రతాప్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బుక్స్ ఆఫ్ రికార్డ్ లో సైకత శిల్పం కు స్థానం






జగిత్యాల, మార్చ్16,(ప్రజాధర్బార్) జగిత్యాల జిల్లా కేంద్రం కరీంనగర్ రోడ్ లోని టీటీడీ స్థలం ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో గత నెల ఫిబ్రవరి 5వ తేదీన ప్రతిష్టించిన ఇసుకతో చేసిన 21 అడుగుల ఎత్తైన అపురూప సైకత శిల్పం ప్రతిష్టాపన జరిగి మండలం రోజులు గడచిన సందర్భంగా నిర్వహకులు వేముల ఉమారాణి, కొండ్ర రమాదేవి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన సైకత వెంకటేశ్వర స్వామి వారి శిల్పానికి తెలంగాణ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం లభించింది తెలంగాణ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ నిర్వాహకులు, ఫౌండర్ డాక్టర్ చింతపట్ల వెంకటాచారి, జూరీ అండ్ చీఫ్ కోఆర్డినేటర్, టి వి అశోక్ కుమార్, జగిత్యాల జిల్లా కోఆర్డినేటర్ శ్రీమతి దాసరి రజిని,పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్ సమక్షంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన, అపురూపమైన, అతిపెద్ద సైకత శిల్పాన్ని ప్రతిష్టించిన వేముల ఉమారాణి, కొండ్ర రమాదేవి లకు తెలుగు బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ అవార్డు అందించి శాలువాలతో



సత్కరించారు.ఈ కార్యక్రమంలో పట్టణంలోని ప్రముఖులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాలుగొన్నారు.తదుపరి సైకత శిల్పం స్థాపించి,40 రోజులు పూర్తయిన సందర్భంగా ఉద్వాసన పూజతో కార్యక్రమం ముగిసిందని, నిర్వాహకులు తెలిపారు.

# ప్రకృతి వ్యవసాయం పై రైతులకు శిక్షణ

పాలకీడు, మర్చి, 16 :ప్రజాదర్బార్ మండలంలోని కోమటికుంట రైతు సోదరులకు ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సహజ వ్యవసాయం అనేది రసాయన ఎరువులు,పురుగుమందులు వాడకుండా ప్రకృతి సిద్ధమైన పద్ధతుల్లో స్థానిక వనరులతో ( గోవు ఆధారత) చేసే లాభదాయక సాగు విధానం సుభాష్ పాలేకర్ ప్రాచుర్యంలోకి తెచ్చిన ఈ విధానం నేల సారాన్ని పెంచి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని అందిస్తుందని కెవికె గడ్డిపల్లి సీనియర్ శాస్త్రవేత్త నరేష్ వివరించారు.అదేవిధంగా జీవామృతం, ఘనజీవామృతం నీమాస్త్రం, ఆచాధన(మల్చింగ్ ). వంటి తయారీ విధానాన్ని మరియు వాటి యొక్క ప్రయోజనాలను వివరించడం జరిగింది. సహజ వ్యవసాయం వలన తక్కువ పెట్టుబడి, నాణ్యమైన ఆహారం, నీటి పొదుపు మరియు నేల సంరక్షణ జరుగుతుందని తెలిపారు. రైతులకు పలు సలహాలు మరియు సూచనలు అదేవిధంగా పంట మార్పిడి గురించి కూడా సూచించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బి కళ్యాణ్



చక్రవర్తి మండల వ్యవసాయ అధికారి,ఇఫ్కో ఉమ్మడి జిల్లా మేనేజర్ వెంకటేశ్వర్లు, పి గోపి వ్యవసాయ విస్తరణ అధికారి, కోమటికుంట సర్పంచ్ వాడిత్య సునీత, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, రైతులు తదితరులు పాలుగోన్నారు.

# అర్హులైన పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలి

## గ్రామ కమిటీ ఆధ్వర్యంలో డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం

ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి16: దండుమైలారం గ్రామంలో అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇబ్రహీంపట్నం మండల డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ కి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా టి.యాదగిరి, ఎం.జంగయ్య, కె.మల్లేష్ లు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి అని రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం దండుమైలారం గ్రామంలో దాదాపు 250 కుటుంబాలకు ఇంటి స్థలాలు లేవని, చాలీచాలని ఇరుకు గదుల్లో సంసారాలు నెట్టుకొస్తున్నారని ఆవేదన చెందారు. ఒక ఇంట్లో రెండు, మూడు కుటుంబాలు కాపురం చేస్తున్నారని గ్రామంలోని సర్వే నెంబర్ 101, 102, 103, 109 లలో దాదాపు 40 ఎకరాల ప్రభుత్వ భూమి ఉన్నదని దానిలో ఇంటి స్థలం లేని పేదలందరికీ వంద గజాల చొప్పున ఇంటి స్థలం ఇవ్వాలని కోరారు. భూముల రేట్లు ఆకాశాన్ని అంటడంతో ఇంటి స్థలాన్ని కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత పేదలకు లేదన్నారు. కొంతమందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన స్థలం లేకపోవడంతో ఇల్లు కట్టుకోలేదన్నారు. గత ఎన్నికలలో ప్రభుత్వం ఇంటి స్థలం లేనివారికి



ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇస్తానని వాగ్దానం చేసింది. కాబట్టి ఇచ్చిన మాట ప్రకారం పేదలకు ఇంటి స్థలాలు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు సీహెచ్ నర్సింహా, శాఖ కార్యదర్శి తింక యాదగిరి, సీపీఎం నాయకులు మంకు జంగయ్య, కాస మల్లేష్, మున్సిపల్ కార్యదర్శి సీహెచ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యత సహనానికి ప్రతీక రంజాన్ పండుగ

# కుల్కచర్లలో ముస్లింలకు రంజాన్ కిట్ల పంపిణీ

## కాంగ్రెసు పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, ఏఎంసీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు

కుల్కచర్ల,మార్చి 16(ప్రజాదర్బార్) రంజాన్ పండుగ సమాజంలో ఐక్యత,సహనానికి ప్రతీకగా నిలుస్తుందని,పండుగ సందర్భాల్లో పేద కుటుంబాలకు సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెసు పార్టీ వికారాబాద్ జిల్లా ఉపాధ్యక్షుడు బోలుసని భీంరెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు తెలిపారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని సోమవారం వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ముస్లిం కుటుంబాలకు స్థానిక నాయకులతో కలిసి రంజాన్ కిట్లను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించి ముస్లిం కుటుంబాలకు నిత్యావసర సరుకులతో కూడిన కిట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గోపాల్,మాజీ ఎంపిపి



అంజిలయ్య,జలీల్,శివానంద్, తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది,కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లింలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి అవగాహన సదస్సు

## ప్రభుత్వ కాకతీయ డిగ్రీ కళాశాల లో విద్యార్థులకు క్షయ వ్యాధిపై అవగాహన



హన్మకొండ ప్రజాదర్బార్ మార్చి16 క్షయ వ్యాధి పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని క్షయ వ్యాధి నీ అంతమొందించడం సాధ్యమని క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించడమే మన లక్ష్యమని జిల్లా క్షయ నియంత్రణ అధికారి డా.హిమబిందు అన్నారు. మార్చి 24 ప్రపంచ క్షయ దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ అప్పయ్య సూచనలతో శుక్రవారం కాకతీయ డిగ్రి కళాశాల హనుమకొండ లో క్షయ వ్యాధి అవగాహన సదస్సు క్షయ నియంత్రణ అధికారిని డాక్టర్ హిమబిందు అధ్యక్షతన నిర్వహించారు. ఈ అవగాహన సదస్సును ఉద్దేశించి జిల్లా క్షేయ నియంత్రణ అధికారి మాట్లాడుతూ , క్షయ వ్యాధి వచ్చినపుడు రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట జ్వరం రావడం, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం తేమడ లో రక్తం పడడం లాంటి లక్షణాలను బట్టి క్షయ వ్యాధిగా గుర్తించి మీ దగ్గరలో ఉన్న ఆరోగ్య కేంద్రాలలో తేమడ పరీక్ష ద్వారా క్షయ వ్యాధిని నిర్ధారించుకోవచ్చు అని డాక్టర్ సూచించిన మందులను క్రమం తప్పకుండా పూర్తి కాలపరిమితి కోర్సు వాడాలని మధ్యలో ఆపినట్లైతే వ్యాధి ముదిరి ప్రాణాంతక టీబి గా మారి ప్రాణం కూడా కోల్పోవచ్చని , ప్రతి ఒక్కరు వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ దగ్గు వచ్చినపుడు చేతి రుమాలు వాడడం మాస్క్ ధరించడం వల్ల ఒకరి నుండి మరొకరికి రాకుండా జాగ్రత్త పడవచ్చని , టీబీ పేషెంట్ కి మందులు ఉచితంగా ప్రభుత్వం ఇస్తుందని, పేషెంట్ కు నెలకు 1000 రూపాయలు ,ఆరు నెలల పాటు వారి పోషకాహారం కోసం నేరుగా వారి ఖాతా లో జమచేస్తుందని తెలపడం జరిగినది ఈ కార్యక్రమంలో కాకతీయ డిగ్రి కళాశాల కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ + శ్రీనివాస్ గారు, టీచింగ్ స్టాఫ్ డా.రోహిణి పద్మ గారు , జిల్లా క్షయ వ్యాధి టీబి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు వి సుష్మా,పి కిరణ్ కుమార్ మరియు డి నగేష్ ,సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ విజయ్ , సతీష్, హెల్త్ విజిటర్స్ సునీత పాల్గొన్నారు.

# తక్షణమే హామీలు అమలు చెయ్యండి

## -మండల కేంద్రంలో పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ ఆదేశాల మేరకు ర్యాలీ నిర్వహించారు.

## -తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు కరీం గారికి వినతిపత్రం అందజేత

మల్దకల్ మార్చి 16 (ప్రజా దర్బార్ ): జోగులాంబ గద్వాల జిల్లా మల్ద కల్ మండల్ పాలమూరు పార్ల మెంట్ సభ్యురాలు డీకే.అరుణమ్మ ఆదేశాల మేరకు మరియు రాష్ట్ర బిజెపి పార్టీ జిల్లా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు ర్యాలీగా వెళ్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసి స్టెంట్ కరీం కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. నెరవేర్చని రాష్ట్ర ప్రభు త్వం హామీలు తక్షణమే అమలు చేయా లనీ, అలాగే మండల రెవె న్యూ అధికారిగా మీ పరిధి లోని ప్రజాసమస్యలను వెంటనే పరి ష్కరించాలని కోరుతూ మల్దకల్ మండల బిజెపి పార్టీ తరఫున వినతిపత్రంరాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక హా మీలు ఇవ్వడం జరిగింది. కానీ వాటిలో ఏ ఒక్క హామీ కూడా ఇప్పటివరకు పూర్తిగా అమలు కాలేదు ముఖ్యం గా యువతకు జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి ,వితం తు, మరియు దివ్యాంగులకు పెన్షన్లు ,కల్యాణ లక్ష్మి పేదల గృహ నిర్మాణ పథకం, రైతులకు రైతు భరోసా, భూ సమ స్యల ,పరిష్కారం వంటి అనేక హా మీలు ఇప్పటికీ అమలు కావడం లేదు. ప్రభుత్వం మీద నమ్మకం పెట్టుకొని ఓటు వేసిన ప్రజలు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పై తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తున్నారు. అలాగే వృద్ధాప్య వితంతు మరియు దివ్యాంగులకు ప్రభుత్వం అందించే ఆసర పెన్షన్ అర్హులైన లబ్ధిదారు లకు అందడం లేదు మండలంలో దరఖాస్తులు చేసుకున్న అనేక మంది వృద్ధులు వికలాంగులు మరియు ఒంటరి మహిళలకు ఇప్పటికీ పెన్షన్లు మంజూరు కాలేదు అర్హులైన అభ్యర్థులందరికీ దరఖాస్తులను వెంటనే ఆమోదించి వారికి పెన్షన్లు అందించాలని కోరు తున్నాము. పేదలకు ప్రభుత్వం ప్రకటించిన గృహ నిర్మాణ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇల్లు మంజూరు చేసి ప్రక్రియను వేగవంతం చేయాలని మనవి చేస్తున్నాము. కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సులో




ప్రజలు దరఖాస్తులు సమర్పిం చినప్పటికీ వారి సమస్యలు ఇంకా పరిష్కారం కాలేదు.ఆ దరఖాస్తు లను తక్షణమే పరిష్కరించి ప్రజలకు న్యాయం చేయాలని కోరుతున్నాము. అలాగే నివాస ఆదాయం మరియు కుల ధ్రువీ కరణ పత్రాల జారీలు తీవ్ర జాప్యం జరుగుతోంది ధ్రువీకరణ పత్రాలు జారీ చేసి అర్హులు నష్టపోకుండా చూడాలి. అందువల్ల పై సమస్య లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి మండల పరిధిలోని ప్రజా సమ స్యలను పరిష్కరించాలని మనవి చేస్తున్నాము.ఈ కా ర్యక్రమంలో మండల అధ్యక్షుడు బి తిరుపతి రెడ్డి మాజీ మండల అధ్యక్షుడు పాల్వాయి రాముడు జిల్లా కార్యదర్శి దామ నాగరాజు జిల్లా కౌన్సిల్ మెంబర్ ఏవీ రెడ్డప్ప, గవ్వల నర్సిం హులు,లక్ష్మీనారాయణ,రాంబాబు,శివప్రసాద్, విజయ్,నాగరాజు,వాసురెడ్డి,పెద్దొడ్డి, కృష్ణారెడ్డి,బలారాం, రమేష్ ,గోవిందు,తిరుమలేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అడ్మినిస్ట్రేషన్ -- ట్రెజరరీ ఆధ్వర్యంలో
# రక్తదాన శిబిరం నిర్వహణ

### -రక్తదానం చేసి ప్రాణదాతలు కండి - ఆర్యోగంగా ఉన్న ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలి - కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్



హన్మకొండ ప్రజాదర్బార్ మార్చి16: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఖజానా శాఖ కార్యాల ప్రాంగణంలో సోమవారం జిల్లా ఖజానా శాఖ ఆధ్వర్యంలో తలసేమియా బాధితులను కాపాడేందుకు రక్తదానశిభిరం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి ముఖ్య అతిధిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు చాహత్ బాజ్ పాయ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లు అందచేసారు. అనంతరం కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ మాట్లాడుతూ ఈ గొప్ప సేవా కార్యక్రమమైన రక్తదాన శిబిరాన్ని నిర్వహించిన జిల్లా పరిపాలనకు అభినందనలు తెలిపారు. రక్తదానం అనేది మనం మానవత్వానికి అందించగల అత్యున్నత సేవలలో ఒకటి. ఒక యూనిట్ రక్తం అనేక అమూల్యమైన ప్రాణాలను కాపాడగలదనీ అన్నారు. ప్రత్యేకంగా వేసవి కాలంలో రక్త బ్యాంకుల్లో రక్తం కొరత ఎక్కువగా ఉంటుంది. అదే సమయంలో అనేక మంది రోగులు నిరంతరం రక్తంపై ఆధారపడి జీవిస్తున్నారు. ముఖ్యంగా థలసీమియా సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న రోగులు ఆరోగ్యంగా జీవించడానికి తరచూ రక్త మార్పిడి అవసరం అవుతుంది. వారికి రక్తం అనేది కేవలం అవసరం మాత్రమే కాదు,అది నిజంగా వారి ప్రాణాధారం అవుతుందని అన్నారు. ఈ సందర్భంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రక్తదాన శిబిరాలు నిర్వహించడం, ప్రజల్లో అవగాహన కల్పించడం అవసరమైన వారికి సమయానికి రక్తం అందేలా చూడడం లో ఎంతో ముఖ్యమైన ప్రశంసనీయమైన పాత్ర పోషిస్తోందనీ రెడ్ క్రాస్ సొసైటీ అందిస్తున్న సేవ నిజంగా మానవతా సేవగా నిలుస్తోందనీ అందువల్ల యువత, సేవా సంస్థలు ఎన్జీవోలు ముఖ్యంగా వేసవి కాలంలో నియమితంగా రక్తదాన శిబిరాలు నిర్వహించేందుకు ముందుకు రావాలని నేను హృదయపూర్వకంగా కోరారు. సమాజంలో మంచి మార్పు తీసుకురాగల శక్తి, ఉత్సాహం దయ యువతలో ఉన్నాయనీ రక్తదానం పూర్తిగా సురక్షితమైనది, సులభమైనది. మనం ఎవరో ఒకరి ప్రాణాన్ని కాపాడుతున్నామనే ఆనందం అపారమైన తృప్తిని ఇస్తుంది. కాబట్టి మనమంతా కలిసి రక్తదానంపై అవగాహన పెంచుతూ, ఎక్కువ మంది స్వచ్ఛందంగా రక్తదానం చేసేలా ప్రోత్సహిద్దాం అని అన్నారు. ఈ రక్తదాన శిబిరం లోహనుమకొండ రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ పి విజయచందర్ రెడ్డి, రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, బిళ్ళ రమణారెడ్డి, జిల్లా ఖజానా శాఖ అధికారి అకవారం శ్రీనివాస్ కుమార్, టిఎన్జిఓ. ప్రెసిడెంట్ ఆకుల రాజేందర్, టి జి ఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జగన్ మోహన్ రావు, ఉద్యోగ సంఘ నేతలు బైరి సోమయ్య, డా ప్రవీణ్, రామకృష్ణ, శ్రీనివాస్ రెడ్డి, కోలా రాజేష్ కుమార్, మాధవ రెడ్డి, లక్ష్మి ప్రసాద్, విజయలక్ష్మి, కిరణ్, శ్యామ్ సుందర్, ఫణికల రాజేష్, యం ఆర్ ఓ లు బావు సింగ్, జగన్ మోహన్ రెడ్డి, ఖజానా శాఖ సిబ్బంది శ్రీనివాస్ రెడ్డి, అన్వర్, చంద్ర శేఖర్, దయాకర్, ప్రసాద్, ఉదయ్ భాస్కర్ ఉద్యోగ సంఘాలు పెద్దఎత్తున పాల్గొని రక్తదానం శిబిరం దిగ్విజయం చేశారు.

# వడదెబ్బ.. తస్మాత్ జాగ్రత్త
## -పగటిపూట పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

### - జాగ్రత్తలు తీసుకోవాలంటున్న వైద్య నిపుణులు.

కొత్తూరు,మార్చి 16(ప్రజా దర్బార్): ఈ ఏడాది మార్చి మాసం నుంచే ఎండలు దంచి కొడుతున్నాయి. ఏప్రిల్, మే మాసాలలో ఎండ తీవ్రత మరింత ఎక్కువగా ఉండవచ్చని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. పెరుగుతున్న ఉష్ణోగ్రతలతో జాగ్రత్తలు తీసుకోకుంటే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉందని వైద్య నిపుణులు అంటున్నారు. వడదెబ్బ గుర్తించకుంటే ముప్పువాటిల్లే ప్రమాదం ఉంది. ముందస్తు జాగ్రత్తలతో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.ఏప్రిల్ మాసం మొదటివారంలోనే పగటిపూట ఎండలు తీవ్రమయ్యాయి. వృద్ధులు, చిన్నారులు, పగటిపూట ఎండలో బయటకు వెళ్లకుండా చూసుకోవాలి. 35 డిగ్రీలు మొదలుకుని 42 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ సమయం లోనే వడదెబ్బ తగిలే ప్రమాదం ఉంటుంది.వృద్ధులు, చిన్నారులను పగటిపూట ఎండలో బయటకు రాకుండా చూసుకో వాలి. వృత్తిరీత్యా బయటకు వెళ్తున్న వారు తలకు ఎండవేడి తగల కుండా తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు ఎక్కువ పోషకాలు ఉన్న పండ్లు, నీరు ఎక్కువ మోతాదులో తీసుకోవాలి.– వడదెబ్బ జాగ్రత్తలు:ఎండల ధాటికి వడదెబ్బ ప్రభావం శరీరంపై పడే అవకాశం ఉంది. శరీరంలో నీటిశాతం తగ్గితే వడదెబ్బ తగులుతుంది. అందువల్ల వేసవి కాలంలో శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలి. ఎండలో తిరగడంతో రక్తకణాలు కుంచించుకు పోతాయి.

– ఇంటినుంచి బయటకు వచ్చే సమయంలోనే గొడుగు తీసుకు వెళ్లాలి.– తలకు క్యాప్ ధరించాలి. – రోజుకు ఐదు నుంచి ఆరు లీటర్ల నీరు తప్పక తీసుకోవాలి. – సమయానికి తగిన ఆహారం తీసుకోవాలి. – ఉప్పు కలిపిన ద్రవాలు తాగాలి. – వదులైన కాటన్ దుస్తులు ధరించాలి. – పుచ్చకాయ, కొబ్బరిబోండాలు.. మజ్జిగ ఎక్కువగా తీసుకోవాలి. – కళ్లకు వేడి తగలకుండా సన్గ్లా?సలు



పెట్టుకోవాలి. – ఉడికించిన పచ్చిమామిడికాయ రసంలో ఉప్పు జీలకర్ర కలిపి తాగితే వడదెబ్బ తగలదు. వడదెబ్బ తగిలితే.. – నీరు ఉల్లిపాయరసం రెండు కణతలకు, ఛాతిమీదపూస్తే వడదెబ్బ నుంచి ఉపశమనం లభిస్తుంది. – వడదెబ్బ తగిలిన వారి ముఖంమీద, ఒంటి మీద నీళ్లు చల్లుతూ ఉండాలి. గ్లాసుడు నీటిలో నిమ్మరసం, చిటికెడు ఉప్పు కలిపి తాగిస్తూ ఉండాలి. – శరీరం మీద ఉన్న దుస్తులను వదులు చేసి విశ్రాంతి తీసుకోవాలి. – వేడి వేడి పలచటి గంజీలో ఉప్పు వేసి తాగించాలి. – చిన్నారుల పట్ల జాగ్రత్తలు అవసరం ఎండ ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో చిన్న పిల్లలను బయటకి తీసుకువెళ్లినపుడు వారి రక్షణకు తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలి. ఉదయం 10గంటలలోపు, సాయత్రం 5గంటల తర్వాత సమయాల్లో మాత్రమే బయటకు తీసుకువెళ్లాలి. అత్యవసరమై వెళ్లాల్సి వస్తే తలపై టోపీ లేక మెత్తడి దుస్తులు కప్పితీసుకువెళ్లాలి. చిన్నారులకు వేడి ప్రభావం తగిలితే వడదెబ్బ సోకే అవకాశం ఉంటుంది. వడదెబ్బ తగిలినవారిని వెంటనే స్థానిక ఆస్పత్రిలో చేర్పి సరైన సమయంలో వైద్య చికిత్స అందించాలి..

# కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు పార్టీలో స్థానం ఎక్కడ..?

### -సోనాల మండల కాంగ్రెస్ సీనియర్ నాయకుల ఆవేదన..- మండలంలో పార్టీ సీనియర్ నాయకుల పరిస్థితిపై తీవ్ర ఆవేదన..

బోథ్, ప్రజాదర్బార్, మార్చ్, 16 కాంగ్రెస్ పార్టీ నాయకుల అనాలోచిత నిర్ణయాల వల్ల సోనాల మండలంలో ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం కష్టపడుతున్న సీనియర్ నాయకులకు అన్యాయం జరుగుతోందని వారు ఆరోపించారు. ఇటీవల బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులకు అధిక ప్రాధాన్యం ఇస్తూ, సీనియర్ నాయకుల అభిప్రాయాలను పట్టించుకోకుండా ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారని మండిపడ్డారు. బయట నుండి వచ్చిన వ్యక్తులను పార్టీలో చేర్పిస్తూ, సంవత్సరాలుగా పార్టీ కోసం సేవ చేస్తున్న వారిని పక్కన పెడుతున్నారని తెలిపారు. గతంలో సోనాల గ్రామ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలిచే అవకాశం ఉన్నప్పటికీ, బయట నుంచి వచ్చిన నాయకుల కారణంగా పార్టీ ఓటమి పాలైందని వారు గుర్తు చేశారు. ఇలా కొనసాగితే సోనాల మండలంలో కాంగ్రెస్ పార్టీ ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని హెచ్చరించారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా కాంగ్రెస్ పార్టీని కన్నతల్లిగా భావించి సేవ చేస్తున్న సీనియర్ నాయకులకు గౌరవం ఇవ్వాలని, వారికి తగిన పదవులు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. సోనాల మండల కాంగ్రెస్ పార్టీలో కొందరు పెద్ద నాయకులు తమ



స్వార్థ ప్రయోజనాల కోసం పావులు కదుపుతున్నారని ఆరోపించారు. సీనియర్ నాయకులకు న్యాయం జరగకపోతే ఎక్కడికైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కసిరే పోతన్న, సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ రమేష్ బత్తుల, సోనాల టౌన్ ప్రెసిడెంట్ చెట్లపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నేడు మెగా హెల్త్ క్యాంప్
### --ప్రజలకు సురక్షిత ఆరోగ్య సేవలు అందించడమే లక్ష్యం




కొందుర్గు, మార్చి 17(ప్రజాదర్బార్ ):–ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి నివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా కొందుర్గు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు వైద్యాధికారి తెలిపారు. మండలంలోని ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించేందుకు ప్రముఖ స్పెషలిస్ట్ వైద్యులను ఈ క్యాంప్‌కు ఆహ్వానించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంప్‌లో వివిధ విభాగాలకు చెందిన ప్రముఖ వైద్యులు పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందజేయనున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద ఆసుపత్రులకు వెళ్లకుండానే మండల కేంద్రంలోనే నిపుణులైన వైద్యుల సేవలను పొందేలా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. క్యాంప్‌లో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు గైనకాలజిస్ట్, ఎముకలు మరియు కీళ్ల సమస్యలకు ఆర్థోపెడిక్ నిపుణులు, కంటి సమస్యల పరీక్షల కోసం ఆప్తమాలజిస్ట్, దంత సమస్యల కోసం డెంటిస్ట్, చిన్నపిల్లల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి పీడియాట్రిషన్, అలాగే అన్ని రకాల సాధారణ వ్యాధుల నిర్ధారణకు జనరల్ ఫిజీషియన్ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ఈ క్యాంప్‌లో ప్రజలకు రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు, గర్భిణీలకు అవసరమైన ఆరోగ్య పరీక్షలు, పిల్లల ఆరోగ్య పరీక్షలు వంటి అనేక సేవలు నిర్వహించనున్నారు. అవసరమైన వారికి తదుపరి చికిత్స కోసం సూచనలు కూడా ఇవ్వనున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు. కొందుర్గు మండలంతో పాటు చౌదరిగూడ మండల ప్రజలు కూడా ఈ మెగా హెల్త్ క్యాంప్‌ను ఉపయోగించుకోవచ్చని అధికారులు తెలిపారు. ముఖ్యంగా మహిళా సంఘాల సభ్యులు, అంగన్వాడీ టీచర్లు, గ్రామాల్లోని మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలను మరింత దగ్గర చేయాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఇలాంటి ప్రత్యేక వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ కార్యదర్శులు, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు, యువజన సంఘాల ప్రతినిధులు, వివిధ రాజకీయ నాయకులు, అధికారులు పాల్గొని ప్రజలను అవగాహన కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మెగా హెల్త్ క్యాంప్‌కు వచ్చే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఆధార్ కార్డు తీసుకుని రావాలని వైద్యాధికారి సూచించారు. రెండు మండలాల ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని వినియోగించుకుని ప్రముఖ వైద్యుల సేవలను పొందాలని ఆయన కోరారు.

# సిరిసిల్లలో ప్రైవేట్ స్కానింగ్ సెంటర్లపై ఆకస్మిక తనిఖీలు



సిరిసిల్ల టౌన్ , మార్చి 16, ప్రజాదర్బార్ : రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని ప్రైవేట్ ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై సోమవారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. రాజిత డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ నాగేంద్రబాబు అధ్యక్షతన ఈ తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ప్రతి రేడియాలజిస్ట్ రెండు ఆసుపత్రుల్లో మాత్రమే స్కానింగ్ సేవలు అందించాల్సిందిగా స్పష్టం చేశారు. ఫారం–ఎఫ్ ఆడిట్‌లో గర్భిణీ స్త్రీల రిఫరల్ స్లిప్, స్కానింగ్ ఫిలిం తప్పనిసరిగా ఫారం–ఎఫ్‌కు జతపరచాలని సూచించారు. అలాగే స్కానింగ్ సర్టిఫికెట్లలో నమోదు చేసిన యంత్రం నెంబర్, ఉపయోగిస్తున్న స్కానింగ్ యంత్రం నెంబర్‌కు సరిపోలేలా ఉండాలని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చేయడం చట్టపరంగా నిషేధమని, దీనిని ఉల్లంఘించినట్లయితే పీసీపీఎన్‌డీటీ చట్టం ప్రకారం 10,000 రూపాయల జరిమానాతో పాటు మూడు సంవత్సరాల జైలు శిక్ష విధించబడుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హెచ్చరించారు.

# అంగన్వాడీ ఉద్యోగుల అక్రమ అరెస్టులను ఖండించాలి

ప్రజాదర్బార్ మాగనూర్(మార్చ్16):– అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మార్చి 16న సోమవారం రోజు చలో హైదరాబాద్ బయలుదేరుతున్న అంగన్వాడీలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత అక్రమంగా అరెస్టులకు పాల్పడుతోందని సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూరు ఆంజనేయులు విమర్శించారు . సోమవారం తెల్లవారుజామున నారాయణపేట జిల్లాలోని మక్తల్ , మద్దూర్, నారాయణపేట ప్రాజెక్టుల పరిధిలో అంగన్వాడీల ఇండ్ల దగ్గరికి వెళ్లి అక్రమంగా అరెస్టులకు పాల్పడడం దారుణమని విమర్శించారు.అంగన్వాడీల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కనీస వేతనం 18 వేల రూపాయలు వెంటనే పెంచాలని డిమాండ్ చేశారు.అంగన్వాడీల ఉద్యమానికి భయపడి తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ బడులతో సమానంగా వేసవి ఒంటి పూట అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తామని శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించడం అట్లనే ప్రభుత్వ పాఠశాలలతో సమానంగా అంగన్వాడి కేంద్రాలకు కూడా వేసవి సెలవులు ఇచ్చే విషయం ప్రభుత్వం ఆలోచన చేస్తుందని తెలపడం అంగన్వాడీల విజయమన్నారు . అయితే ముఖ్యమైన సమస్యలైనా కనీస వేతనము, అట్లనే అంగన్వాడిలా ఉనికికే ప్రమాదం కలిగించే ప్రీ ప్రైమరీ స్కూలు బయటి




వారికి అప్ప చెప్పడం, నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీని రద్దు చేయడం ,రిటర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలకు పెంచడం తదితర ముఖ్యమైన సమస్యలు పరిష్కారం చేసే విషయంలో ప్రభుత్వం మాట్లాడకపోవడం అన్యాయం అన్నారు. తమ న్యాయమైన సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని, అక్రమంగా అరెస్టు చేసిన అంగన్వాడి టీచర్లను హెల్పర్లు ను సిఐటియు నాయకులను పోలీసులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నారాయణపేట జిల్లా అధ్యక్షురాలు శివకుమారి మాగనూరు మండల అధ్యక్షురాలు రామలింగమ్మ పాల్గొన్నారు.

# క్విజ్ పోటీలో మదనపల్లి ప్రాథమిక పాఠశాలకు ప్రథమ బహుమతి



వికారాబాద్ జిల్లాప్రతినిధి, మార్చి 16(ప్రజాదర్బార్) విద్యార్థులు క్విజ్ పట్ల ఆసక్తి కలిగి ఉండాలని వికారాబాద్ మండల విద్యాధికారి బాబు సింగ్ అన్నారు.

సోమవారం వికారాబాద్ మండలంలో శిక్షణ ఫౌండేషన్ విద్యాశాఖ వికారాబాద్ వారి సౌజన్యంతో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ కాంపిటీషన్లో ప్రథమ బహుమతి ప్రాథమిక పాఠశాల మదనపల్లి ,ద్వితీయ బహుమతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వికారాబాద్, తృతీయ బహుమతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల కొటాలగూడ సాధించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బాబు సింగ్ ,శిక్షణ ఫౌండేషన్ డిస్టిక్ మేనేజర్ నాగరాజు, మెంటర్స్ లక్ష్మీనారాయణ, పార్వతి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. మండల విద్యాధికారి బాబు సింగ్ మాట్లాడుతూ.. శిక్షణ ఫౌండేషన్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడానికి అనేక రకాలుగా ప్రయత్నిస్తుందని వారి సేవలు వర్ణనాతీతం అని కొనియాడారు.విద్యార్థులు బాగా చదువుకోవాలని చెప్పారు.ఉపాధ్యాయులు కూడా విద్యార్థులపై శ్రద్ధ చూపాలని అన్నారు.

# బెల్ట్ షాప్ లపై చర్యలు తీసుకోవాలి

కాల్వశ్రీరాంపూర్,మార్చిక్16(ప్రజాదర్బార్): మండల కేంద్రం తో పాటు గ్రామాల్లో విచ్చలవిడిగా నడుస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు,జాతీయ బీసీ సంక్షేమ సంఘం నేషనల్ కోఆర్డినేటర్,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు స్వామి వివేక్ పటేల్ అన్నారు.సోమవారం ఎలాంటి అనుమతులు లేకుండా చట్ట విరుద్ధంగా నడుస్తున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణిలో కార్యాలయ ఎవో బండి ప్రకాష్ కు వివేక్ పటేల్ వినతి పత్రం అందచేశారు.ఎలాంటి అనుమతుల లేకుండా గ్రామాల్లో కిరాణా షాపుల్లో బెల్ట్ షాపులు ఏర్పాటుచేసి విచ్చలవిడిగా మద్యం విక్రయించడంతో యువత మద్యానికి బానిసై చదువుకు దూరమవుతున్నారని,మద్యం మత్తులో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతూ.జీవితాలను అస్తవ్యస్తం



చేసుకుంటున్నారని అన్నారు.బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఏవో కు వినతి పత్రం లో పేర్కొన్నట్లు తెలిపారు.

# గణనపై సంపూర్ణ అవగాహన అవసరం:జిల్లా కలెక్టర్




జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 16 (ప్రజా దర్బార్ ): జనాభా లెక్కల ప్రక్రియలో భాగంగా మొదట ఇండ్ల గణన కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, ఇందుకుగాను గణనపై సంపూర్ణ అవగాహన అవ సరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్అ న్నా రు.సోమవారం గద్వాల ఐడిఓసి సమావేశ మంది రంలో జిల్లాస్థాయి చార్జ్ అధికా రులు, అదనపు చార్జ్ అధికారు లకు ఇండ్ల గణనపై మూడు రోజులపాటు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ ప్రతి 10 సంవత్సరా లకు ఒకసారి నిర్వ హించే జన గణన, ఇండ్ల గణన కార్యక్రమంలో భాగంగా 2026 సంవత్సరంలో మొదటి విడతలో ఇండ్ల గణన కార్యక్రమాన్ని పూర్తి డిజిటలై జేషన్ పద్ధతిలో స్మార్ట్ ఫోన్ ద్వారా చేపట్టడం జరుగు తుందని, ఇందులో భాగంగా ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి సమాచారాన్ని సేకరించి వివరాలు నమోదుచేసి ఇండ్ల జాబితా రూపొందిస్తారని తెలిపారు. ఈ ప్రక్రియ ను ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్లు, చార్జింగ్ అధి కారు లు నిర్వహిస్తారని, చార్జ్ అధికారులుగా తహసిల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా మండల పరిషత్ అ భివృద్ధి అధికారులు వ్యవహరిస్తారని తెలిపారు. జిల్లాలో ఆయా ప్రాంతాల్లో ఉండే జనాభా ఆధారంగా బ్లాక్ లుగా విభజిం చుకొని గణన చేపట్టాల్సి ఉంటుం దన్నారు. ప్రస్తుతం ఇండ్ల గణన పూర్తయితే 2027 ఫిబ్రవరిలో ఎన్యూమరేటర్లు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం నిర్దేశించిన 33 ప్రశ్నలను అడిగి వివరాలను నమోదు చేస్తారన్నారు. ప్రస్తుతం చేపట్టే గణన ఆధారంగానే భవిష్యత్తులో వివిధ వర్గాలకు ఆయా సందర్భాల్లో రిజర్వేషన్లు నిర్ణయించడం జరుగుతుంది కాబట్టి గణనను పక్కాగా చేపట్టాల్సి ఉందన్నారు. జిల్లాలో సుమారు 1100 మంది ఎన్యూమరేటర్లు, సూపర్వైజ ర్లు అవసరమవుతారని, ఉపాధ్యాయులకు ఈ విధులు అప్పగించాలన్నారు. ఈ జనాభా గణనను పూర్తిగా డిజిటల్ విధానంలో చేయాల్సి ఉన్నందున 2026-2027 సెన్సెస్ ప్రాధాన్య తనుసంతరించుకుందన్నారు. సెన్సెస్ ఇండెక్స్ పుస్తకాన్ని పూర్తిగా చదివి అవగాహన పెంపొందిం చుకోవాలని, ట్రైనర్లు వివరించే ప్రతి అంశంపై అవగాహన పెంచు కోవాలని తెలిపారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఇండ్ల గణన కార్యక్రమాన్ని నిర్వహించి కార్యచరణ ప్రకారం జాబితా రూ పొందించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసు కోవాలని, ప్రతి అంశాన్ని నేర్చుకుం టూ ఏమైనా అనుమానాలు ఉన్న ట్లయితే ట్రైనర్స్ ను అడిగి వెంటనే పరిష్కరించుకో వా లని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, ఆర్డిఓ శ్రీనివాసరావు, సెన్సెస్ ఆపరేషన్ జాయింట్ డైరెక్టర్ లాజర్, సిపిఓ పాపయ్య, ట్రైనర్ సుల్తాన్, సంబంధిత ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# ఉగాది పండుగ ఎప్పుడు చేసుకోవాలంటే ?

## తెలుగు వారికి కొత్త సంవత్సరం

కొత్తూరు, మార్చి 16 (ప్రజా దర్బార్): ఉగాది తెలుగు వారి సంప్ర దాయ పండుగ. ఏడాది పొద్దూ జీవితం ఎలాగో తెలియచెప్పే పండు గ. పంచాంగం ప్రకారం మానవ జీవితాలు సాగుతాయని తెలియచేసే వేడుక. నక్షత్రాలు రాశుల చక్ర భ్రమణంలో మానవ జీవితంలో వెలుగు నీడలు ఎలా పరిభ్రమిస్తాయో తెలియచెప్పే బహు చక్కని పండుగ ఉగాది. ప్రతీ నక్షత్రానికి ఒక రాశి ఉంటుంది. అలా పన్నెండు రాశులు ఉంటాయి. ఈ రాశులు 27 నక్షత్రాల మధ్యనే జ్యోతీష్య శాస్త్రం ఆధారపడి ఉంటుంది. ఏ రాశిలో ఫలాలు ఎలా ఉంటా యో తెలుగు వారి ఉగాది చెబుతుంది. తెలుగు వారికి కొత్త సంవత్సవరం ఉగాది తో ప్రారంభం అవుతుంది అన్న మాట.

**ఎపుడు జరుగుకోవాలి:-**సాధారణంగా భారతీయ సంప్రదాయంలో మన పండుగలు అన్నీ చాంద్రమానం ప్రకారం జరుగుతుంటాయి. భోగీ సంక్రాంతి కనుమ సూర్య మానం ప్రకారం సాగుతాయి. చాంద్రమానం ప్రకారం జరిగే పండుగలు ఏ ఏటికి ఆ ఏడు తేదీలు మారుతూ వస్తాయి. ఇక ఉగాది పండుగ అయినా మరో పండుగ అయినా ఎప్పుడు జరుపుకోవాలి అన్నది ఒక ధర్మ సందేహంగా ఉ ంటుంది. అయితే ఏ పండుగకు అయినా సూర్యోదయం వేళకు ఆ తిథి ఉంటే ఆ రోజునే జరుపుకోవాలని శాస్త్రం చెబుతోంది. అయితే ఈసారి ఉగాది మార్చి 19న లేదా 20న అన్న సంశయాన్ని చాలా మంది వ్యక్తం చేస్తున్నారు.

**19నే ఉగాది జరుపుకోవాలి-** దానికి కారణం 19న వేకువ జామున నాటికి అమావాస్య ఘడియలు నిలిచి ఉండడమే. అయితే అమావాస్య వెంటనే ముగిసి సరిగ్గా 6.52 నిముషాలకు పాడ్యమి వస్తుంది. అలా మార్చి 19, 2026న ఉదయం 6:52 గంటలకు ప్రారంభమైన పాడ్యమి మరుసటి రోజు మార్చి 20న తెల్లవారుజా మున 4:52 గంటలకు ముగుస్తుంది. అందువల్ల 20వ తేదీన పండుగ ఉండదు, అలా చైత్ర శుద్ధ పాడ్యమి సూర్యోదయ వేళనే ఉండడంతో మార్చి 19నే ఉగాది జరుపుకోవాలని శాస్త్రం చెబుతోంది.



**పరాభవ నామ సంవత్సరం పేరుతో-** ఇక దక్షిణ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో జరుపుకునే ప్రధాన పండుగ ఉగాది. ఈసారి ఉగాదిని పరాభవ నామ సంవత్సరంగా జరుపుకుంటారు. ఈ పవిత్రమైన రోజున తెలుగు శాక సంవత్సరం 1948 కూడా ప్రారంభమవుతుంది. ఈ పరాభవ నామ సంవత్సరం మొత్తం 60 సంవత్సరాల కాల చక్రంలో నలభైవదిగా చెబుతారు. ఇక ఉగాది అనగానే ఉగాది పచ్చడి చాలా ముఖ్యమైనది.

**జీవితం ఆరు రుచుల సమ్మేళనం-** ఆరు రుచులతో కూడిన ఉ గాది పచ్చడిని తల స్నానం ఆచరించిన వెంటనే దేవుడి పూజలు చేసుకున్న అనంతరం కుటుంబ సభ్యులు అంతా కలసి కూర్చుని మొదట తినాలి. జీవితం ఆరు రుచుల సమ్మేళనం. దానికి ప్రతీకగానే ఉగాది పచ్చడి ఉంటుంది. ఇక పిండి వంటలతో మధ్యాహ్నా భోజనం అనంతరం సాయంత్రం జరిగే వేడుకలో పంచాంగ శ్రవణం ఉ ంటుంది. పంచాంగ శ్రవణం అతి ముఖ్యమైనదిగా అంతా భావిస్తారు. ఇది కూడా మానవుడి జీవితానికి కొత్త ఆశను ఆలంబనను ఇచ్చే పెద్దలు పంచాంగకర్తలు రూపకల్పన చేశారు అని చెప్పాలి.

# గ్యాస్ ధరలు తగ్గించాలి



మంచిర్యాల ప్రతినిధి, మార్చి 16 (ప్రజాదర్బార్) గ్యాస్ సిలిండర్ ధరలను వెంటనే తగ్గించి, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. మందమర్రి మండల సమితి ఆధ్వర్యంలో సోమవారం అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించి పెరిగిన గ్యాస్ ధరలు, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను వ్యతిరేకిస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ మంచిర్యాల జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు బీమనాథుని సుదర్శన్ హాజరై మాట్లాడారు. ప్రపంచంలో యుద్ధ వాతావరణం నెలకొన్నప్పటికీ ప్రజలపై భారాలు మోపడం సరికాదని వారు అన్నారు. గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరను ఒక్కసారిగా రూ.60 పెంచడం వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ల కొరత కారణంగా హోటళ్లు, హాస్టళ్లు మూసివేసే పరిస్థితి ఏర్పడిందని, చిన్న వ్యాపారులు తీవ్ర నష్టాలను చవిచూస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే గ్యాస్ ధరలను తగ్గించి, బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మందమర్రి పట్టణ కార్యదర్శి కామేర దుర్గరాజ్, జిల్లా సమితి సభ్యులు మిట్టపల్లి పౌలు, వనం సత్యనారాయణ, మామిడి గోపి, ఎగుడ మొండి, సీపీఐ నాయకులు రాయబారపు వెంకన్న, బండారి రాజేశం, మేరుగు రాజేశం, ఆంథోనీ దినేష్, కే దేవానంద్, దొంతుల రాజం, దాసరి జనార్దన్, ఉప్పులేటి తిరుపతి, గుమ్ముల శ్రీనివాస్, గడ్డం సంతోష్, అవుల దుర్గ ప్రసాద్, దబ్బేట అరుణ్, హమాలి కార్మికులు సంపత్, పోశం, సుమన్ పాల్గొన్నారు.

# - ఇరాన్‌పై అమెరికా--ఇజ్రాయిల్ యుద్ధం నిలిపేయాలి

## సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు

శంషాబాద్ మార్చ్ 16(ప్రజాదర్బార్):- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దేశాలు కొనసాగిస్తున్న యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. యుద్ధం కారణంగా దేశంలో వంటగ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.గ్యాస్, పెట్రో కొరతను నివారించాలని కోరుతూ శంషాబాద్ మండల కేంద్రంలో సిపిఐ ఆధ్వర్యంలో వంటగ్యాస్ పొయ్యి పట్టుకుని నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ ధర్నా సిపిఐ మండల కార్యదర్శి నర్ర గిరి ఆధ్వర్యంలో జరిగింది.ఈ సందర్భంగా పానుగంటి పర్వతాలు మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లోని ఆయిల్ నిక్షేపాలపై ఆధిపత్యం కోసం అమెరికా యుద్ధాలు చేస్తోందని విమర్శించారు. తమకు అనుకూలంగా లేని ప్రభుత్వాలను కూల్చివేయడానికి గతంలో ఇరాక్‌పై దాడి చేసి ఆ దేశ నాయకత్వాన్ని హతమార్చడం దుర్మార్గమని అన్నారు.ఇరాన్‌పై జరుగుతున్న యుద్ధం కారణంగా భారతదేశంలో గ్యాస్, పెట్రో ఇంధనాల కొరత ఏర్పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. యుద్ధం ఇదే విధంగా కొనసాగితే భవిష్యత్తులో ఇంధనంతో పాటు ఆహార ధాన్యాల కొరత కూడా తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.అమెరికా ఆధిపత్యం కోసం జరుగుతున్న యుద్ధాలు ప్రపంచ ప్రజలకు నష్టం కలిగిస్తున్నాయని,



పేద దేశాలు తీవ్రంగా నలిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అమెరికా యుద్ధోన్మాదాన్ని వ్యతిరేకిస్తూ ప్రపంచ దేశాలన్నీ ఏకమవ్వాలని, భారత ప్రభుత్వం తటస్థ వైఖరి విడనాడి అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ను ప్రశ్నించాలని కోరారు.ఈ నిరసన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఆర్. యాదగిరి, శంషాబాద్ మండల కార్యదర్శి నర్ర గిరి, ఏఐటియుసి మండల కార్యదర్శి గిలక రాజు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు శ్రీను, ఏఐటియుసి నాయకుడు ప్రవీణ్ కుమార్ గౌడ్, నరేష్ నాయక్ తదితరులు, కార్మికులు ప్రజలు పాల్గొన్నారు.

# మాతా - శిశు మరణాలు తగ్గించాలి

## -14 ఏండ్ల లోపు బాలికలకు హెచ్ పి వి వాక్సిన్ తప్పనిసరి - డి ఎం హెచ్ ఓ డా. గోపాల రావు

ములుగు, మార్చి 16( ప్రజాదర్బార్: కుటుంబ సంక్షేమం ప్రజారోగ్య కమిషనర్ హైదరాబాద్ ఆదేశాల మేరకు సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సమావేశ మందిరంలో "అధిక ప్రమాద గర్భధారణ నిర్వహణ నియమాలు"పై ఆరోగ్య కార్యకర్తలకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని, అధిక ప్రమాద గర్భిణీలను గుర్తించి, పోషకాహారం, డాక్టర్ సలహాలు,సాధారణ ప్రసవాల ప్రయోజనాలు, సిజేరియన్ నష్టాలు వివరించాలని కోరారు.అలాగే, 99 రోజుల స్పెషలిస్ట్ క్యాంపులకు గర్భిణులు, శిశువులు, వృద్ధులను తీసుకువెళ్లి ఉచిత రక్త పరీక్షలు, చికిత్సలు అందించాలని సూచించారు.హైదరాబాద్ నుంచి వచ్చిన డాక్టర్ సంతోషిని, విద్యాసాగర్ ప్రమాద సూచికలు, మాతృ-శిశు మరణాల తగ్గింపు మార్గాలపై శిక్షణ ఇచ్చారు.జిల్లా తల్లి ఆరోగ్యం ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్ ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవాలు జరిగేలా చూడాలని, ప్రత్యేక సేవలు అందించాలని కోరారు.జిల్లా శిశు ఆరోగ్య అధికారి డాక్టర్ నాగ,



హెచ్ పి వి వ్యాక్సిన్ ప్రాముఖ్యత చెప్పి, 14 ఏళ్ల బాలికలకు పాఠశాలల్లో వేయించాలని, అవగాహన కల్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి సంపత్, డి పి హెచ్ ఎస్ శకుంతల, ఎస్ఓ స్వరూప పరమశి, ఆఫీసర్ వినోద్, రాణి, డి డి ఎం ప్రవీణ్, నిఖిల్, డిఈ ఓ సురేష్ మొదలైనవారు పాల్గొన్నారు.

# ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక

## పక్కాగా అమలు చేయాలి: జిల్లా కలెక్టర్



రాజన్న సిరిసిల్ల, మార్చి - 16:రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 6వ తేదీ నుంచి జూన్ 12 వ తేదీ వరకు 99 రోజుల పాటు లిప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలి కార్యక్రమాన్ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు ప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలి పై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులతో కలెక్టర్ సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లిప్రజా పాలన--ప్రగతి ప్రణాళికలిలో భాగంగా జిల్లా అధికారి తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పథకాలు అమలు చేయాలని, లక్ష్యం ప్రకారం ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మహిళా సంఘాల భవనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని, ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని సూచించారు.

ఈ మేరకు ఆయా శాఖల అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. తమ పరిధిలోని అన్ని అంశాలపై యాక్షన్ ప్లాన్ అమలు చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. సమావేశంలో ఆర్డీవోలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు మహాసభ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ సందర్భంగా సంబరాలుజగిత్యాల వాస్తవ్యురాలు రచనకు సత్కారం



జగిత్యాల,మార్చి16,(ప్రజాదర్బార్) మున్నూరు కాపు మహాసభ హైద్రాబాద్ వారి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాచిగూడ మున్నూరు కాపు మహాసభ అధ్యక్షుడు పిల్లి శ్రీనివాస్అధ్యక్షతన, మహిళా విభాగం అధ్యక్షురాలు చామకూర సుజాత సారథ్యంలో ఈ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా సమాజానికి, కుల బాంధవులకు నిరంతరం సేవలు అందిస్తున్న మహిళలను మహాసభ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా, మున్నూరు కాపు మహాసభ కాచిగూడ కార్యవర్గ సభ్యురాలు, జగిత్యాల వాస్తవ్యురాలు అయిన రచన ని తను చేస్తున్న విశేష సేవలకు గుర్తింపుగా పిల్లి శ్రీనివాస్, చామకూర సుజాత శాలువ కప్పి మెమెంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పిల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజ గమనంలో మహిళల పాత్ర వెలకట్టలేనిదని, సేవా కార్యక్రమాల్లో రచన చూపుతున్న చొరవ అభినందనీయమని కొనియాడారు. అనంతరం చామకూర సుజాత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# జెపిఎల్ - 3 క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్

## ఆవిష్కరించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్

ములుగు, మార్చి 16(ప్రజాదర్బార్) కీ:శే కోపెల జనార్దన్ జ్ఞాపకార్థం వారి కుమారుడు కోపెల కిరణ్ ప్రసాద్ ప్రతి సంవత్సరం వారి తండ్రి జ్ఞాపకార్థం జిల్లా వ్యాప్తంగా మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తుండగా మార్చి 2 వ వారం ప్రారంభం కానున్న జెపిఎల్ -3 మెగా క్రికెట్ టోర్నమెంట్ పోస్టర్ సోమవారం నాడు ములుగు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ చే ఆవిష్కరించారు. వారి తండ్రి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న మెగా క్రికెట్ టోర్నమెంట్ విజయవంతం కావాలని వారికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల భరత్ కుమార్, ములుగు పట్టణ యూత్ అధ్యక్షుడు అభినయ్ చారి,బండారుపల్లి గ్రామ కమిటీ అధ్యక్షుడు నెల్లుట్ల రాజన్న,యూత్ నాయకులు ప్రభు, గూడెపు రాకేష్, తేజ, సందీప్,టోర్నమెంట్ నిర్వాహకులు కిరణ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ:18000/- నిర్ణయించాలి.

## మండల కన్వీనర్ గడ్డం రమణారావు




ప్రజా దర్బార్ చింతకాని మార్చి 16...(ప్రతినిధి)
ఆశా వర్కర్లపై టార్గెట్ వేధింపుల అరికట్టాలి తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ చింతకాని మండల కన్వీనర్ గడ్డం రమణారావు తెలియజేశారు ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ఆశ వర్కర్లకు కనీస వేతనం రూ:18000 నిర్ణయించాలీ అని ఈరోజు మండల వైద్యాధికారి డాక్టర్ అల్తాఫ్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీలో చర్చ పెట్టాలని ఆశ వర్కర్లు కోరారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం 18 వేల రూపాయలను వెంటనే అమలు చేయాలని ఈ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లోనే ప్రకటించాలని పేదలకు వైద్య సేవలు అందిస్తున్న ఆశ వర్కర్లకు సరిపడా నిధులు కేటాయించాలని. పెండింగ్ లో ఉన్న జనవరి ,ఫిబ్రవరి రెండు నెలల పారితోష్కాలను వెంటనే చెల్లించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో సుమారు 28 వేల మంది ఆశా వర్కర్లు గత 20 సంవత్సరాలు నుండి పేద ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నారని వీరంతా మహిళలు, బడుగు బలహీన వర్గాలకు చెందిన వారే అత్యధికలు ఉన్నారు కరోనా సమయంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందించారని తెలిపారు. ఆశా కార్యకర్తల యొక్క సేవలను గుర్తించి ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యాహెచ్ఓ )ఆరోగ్య కార్యకర్తలను గ్లోబల్ లీడర్స్ గా అవార్డునందించిందని తెలిపారు. అనేక సేవలందిస్తున్న ఆశా కార్యకర్తలకు చట్టబద్ధ సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పక్క రాష్ట్రం ఆంధ్ర ప్రదేశ్ లో మాదిరిగా ఫిక్స్ వేతనం ఇప్పటివరకు చేయలేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న తన ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా ఆశలకు కనీస వేతనం 18 వేల రూపాయలు అమలు చేస్తామన్న హామీ నేటికీ నెరవేరలేదన్నారు .50 లక్షల ఇన్సూరెన్స్ మట్టి ఖర్చులు ,రిటర్మెంట్ బెనిఫిట్స్ తదితర హామీలు ఇచ్చినప్పటికీ అవి హామీలుగానే మిగిలిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు కొప్పుల కమల, దేవమ్మ, పి రాంభాయ్, బి మహాలక్ష్మి, కే నిర్మల, ఉష, సుజాత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# కోళ్లకు బర్డ్ ఫ్లూ లేదు అవి కొక్కెర వ్యాధి లక్షణాలు క్షేత్రస్థాయిలో పర్యటించి పలు కోళ్ల పారాల తనిఖీ

## జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య



మెదక్ ప్రతినిధి, మార్చి 16:( ప్రజా దర్బార్ ) కోళ్లకు బర్డ్ ఫ్లూ అనేది లేదని అవి కొక్కెర వ్యాధి లక్షణాలని పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య అన్నారు. సోమవారం నాడు పాపన్నపేట, కొల్చారం మండలాలలోపౌల్ట్రీ ఫార్మ్స్ ఆయన పరిశీలించడం జరిగింది.డాక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ, మెదక్ జిల్లాలో పాపన్నపేట మండలం కొత్త లింగయపల్లి గ్రామానికి చెందిన కడాలి ప్రవీణ్ గౌడ్ (2) పౌల్ట్రీ షెడ్ (5000 కెపాసిటీ) స్థానిక పశు వైద్య సహాయకులు డా. ప్రవీణ్ మరియు వెటరినరీ సిబ్బంది సందర్శించడం జరిగిందని,. 20 రోజుల క్రితం విడతల వారీగా సుమారు 800 నుండి 1000 కోళ్ళు చనిపోయిన్నందువలన షెడ్ లో ఉన్న అన్నీ కోళ్లను సదరు కంపెనీ వారు అప్పుడే అమ్మివేయడం జరిగినది. ప్రస్తుతము షెడ్ లో ఎటువంటి కోళ్ళు లేవు. స్థానిక పశు వైద్య సహాయకుడి కథనం ప్రకారం ఇట్టి షెడ్ లలో బర్డ్ ఫ్లూ కి సంబంధించిన ఎటువంటి లక్షణాలు లేవన్నారు . మెదక్ జిల్లాలో కోక్కెర వ్యాధి లక్షణాలు ఎక్కువగా కనపడుతున్నాయి. కావున మెదక్ జిల్లాలో ఇప్పటి వరకు బర్డ్ ఫ్లూ వ్యాధి వ్యాప్తి లేదని వెల్లడించారు. ఇట్టి విషయమై జిల్లా పశువైద్య మరియు పశు సంవర్ధక శాఖ అధికారి, వెంకటయ్య మెదక్ జిల్లాలో ఉన్న అన్నీ పౌల్ట్రీ షెడ్ యజమానులుఅప్రమత్తంగా ఉండి పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందులో భాగంగా పౌల్ట్రీ షెడ్ యజమానులు తమ వ్యాపారాలపై ప్రభావం చూపుతుందనే భయంతో కోళ్ళు చనిపోతుందన్న



సమాచారాన్ని దాచిపెట్టకూడదు అని అధికారులకు వెంటనే తెలియచేయాలి అని సూచించారు. కోళ్లలో ఆకస్మిక మరణాలు సంభవిస్తే స్థానికవెటరినరీ డాక్టర్ కు వెంటనే తెలియచేయాలి. షెడ్ లను ఎప్పటికప్పుడూ బ్లీచింగ్ పౌడర్ తో శుభ్రంగా ఉంచుకోవాలి,



షెడ్ లోపల సానిటైజేషన్ చేపించకోవాలి. షెడ్ లోకి కొత్త వ్యక్తులను అనుమతించకూడదు. వేసవి కాలంలో ఎండల తీవ్రత వలన కొళ్లలో వ్యాది నిరోధక శక్తి తగ్గి కోకెర వ్యాధి మరియు కాకసిడీయే వ్యాదులు వచ్చే అవకాశం ఉన్నందున వేసవి కాలంముగిసే అంత వరకు కొత్తగా కోళ్లను తీసుకోరాకుడదు సూచించడం జరిగినది. ఉన్న కోళ్లను త్వరగా అమ్మివేయాలని సూచనయిచ్చారు. ఎండల తీవ్రత ఉన్నందు వలన షెడ్ లలో ఉన్న కొళ్ళకు నీరు ఎక్కువగా ఉండే విధంగా చూసుకోవాలి షెడ్ చల్లని వాతావరణం ఉండే విధం గా తగు జాగ్రత్త లు తీసుకోవాలి అని పౌల్ట్రీ షెడ్ యజమానులకు సూచించారు

# కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి..!

## - ఈనెల 22న రైతు భరోసా విడుదల చేయనున్న ప్రభుత్వం-జంగపల్లి ఐలయ్య, రైతు ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ హుస్నాబాద్

హుస్నాబాద్ మార్చి 16 ప్రజాదర్బార్ అక్కన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, హుస్నాబాద్ డివిజన్ రైతు ఆత్మ చెర్మన్ గారు జంగపెల్లి ఐలయ్య మాట్లాడుతూ మన ప్రజా ప్రభుత్వం మన తెలంగాణ అన్నదాతలకు శుభవార్త. చెప్పిందని అన్నారు. ఈ నెల 22 నుంచి రైతుల ఖాతాల్లో రైతుభరోసా నిధులు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తిసుకోవటం చాలా సంతోషం కరమైనా విషయం అన్నారు రైతు భరోసా నిధులు విడుదల చేస్తుంది అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ లకు ప్రతేక ధన్యవాదములు తెలిపారు 3విడుతలో రైతు భరోసా నిధులు వేస్తుందని తెలిపారు మొదటి విడతగా ఈ నెల 22వ తేదీన సిద్దిపేట జిల్లా నర్మెట్ట నుంచి 70 లక్షల మంది రైతులకు ఎకరం వరకు రూ. 3,590 కోట్లు నిధులను రైతుల ఖాతాల్లోకి ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా బదిలీ చేస్తున్నారు మళ్ళ మరో 20 రోజులకు రూ. 2,650 కోట్లు రైతుల ఖాతాల్లో జమ



చేయనున్నారు. ఏప్రిల్ నెలాఖరులోగా మిగిలిన రైతులకు వారి ఖాతాల్లోకి బదిలీ చేయనున్నారు. మొత్తంగా 1.50 కోట్ల ఎకరాలకు సంబంధించి రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు అన్నదాతల ఖాతాల్లో జమ కానున్నాయని ఐలయ్య తెలిపారు

# అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి..





ప్రజాదర్బార్ ఆదిలాబాద్ ప్రతినిధి మార్చి16: 'ప్రజావాణి' కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా, త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, జిల్లా ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యతగా పరిగణించాలన్నారు. అర్జీల పట్ల ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని, శాఖల వారీగా వాటిని సునిశితంగా సమీక్షించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందన్నారు. ఈ వారం జరిగిన ప్రజావాణిలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు, సామాజిక భద్రతా పింఛన్లు, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పనులు, భూభారతి తదితర సమస్యలపైనే ప్రజల నుంచి ఎక్కువగా దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మొత్తం 85 వినతులు అందాయని పేర్కొన్నారు. ఆయా అర్జీలను వెంటనే సంబంధిత శాఖలకు పంపించి, సత్వర పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ మనోహర్, ఏవో వర్ణ, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ ప్రభుత్వ వైఫల్యంతోనే చమురు సంక్షోభం




మునుగోడు మార్చి 16 (ప్రజా దర్బార్ ) కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం వైఫల్యాల వల్లనే దేశంలో చమురు సంక్షోభం ఏర్పడిందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురుజ రామచంద్రం విమర్శించారు. అమెరికా, ఇజ్రాయిల్ లు ఇరాన్ పై జరుపుతున్న దాడులను నిలిపివేయాలని పెరిగిన గ్యాస్, పెట్రోల్ ధరలను కేంద్ర ప్రభుత్వం నియంత్రించాలని ఆయన డిమాండ్ చేశారు. సోమవారం నల్గొండ జిల్లా మునుగోడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గురుజ రామచంద్రం మాట్లాడుతూ దేశంలో నెలకొన్న ఇందన సంక్షోభం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న దూరదృష్టి లేని విధానాల ఫలితం అని ఆయన అన్నారు. విదేశాంగ విధానాలు తీసుకున్న నిర్ణయాల ప్రభావాన్ని దేశ ఇంధన భద్రతపై అంచనా వేయనంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. వినియోగదారులను రక్షించాల్సిన ప్రభుత్వం భారాన్ని పేద మధ్య తరగతి ప్రజలపై మోపుతోందన్నారు. గృహ వినియోగ ఎల్పిజి సిలిండర్ పై 60 రూపాయలు, వాణిజ్య సిలిండర్ పై 115 రూపాయలు పెంచడం ప్రజలపై తీవ్ర భారం మోపిందన్నారు. అనేక ప్రాంతాల్లో గ్యాస్ లభ్యత లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి తీర్పారి వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు సురిగి చలపతి, బిలాల్, మండల కార్యవర్గ సభ్యులు బండమీది యాదయ్య, చల్మెడ సర్పంచ్ దుబ్బ వెంకన్న, ఈదులకంటి కైలాస్, ఉప్పునూతల రమేష్, మునుగోటి దయాకర్, తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ 60వ డివిజన్లో నీటి కొరతతో ఇబ్బంది పడుతున్న ప్రజలు: పట్టించుకోని అధికారులు

ప్రజాదర్బార్, బాలాపూర్, మార్చి16: మహేశ్వరం నియోజకవర్గం లోని జిహెచ్ఎంసి మీర్ పేట పరిధిలోని వీకర్ సెక్షన్ కాలనీలో వేసవి కాలం మొదలు కావడంతో నీటి ఎద్దడితో ప్రజలు అవస్థ పడుతున్నారని ప్రజలను పట్టించుకోని వాటర్ బోర్డు అధికారులు నాలుగు రోజులకు ఒక్కసారి ఇచ్చే నీటిని కూడా సరిగ్గా ఇవ్వడంలేదని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ కు వివిధ కాలనీ ప్రజలు వారి సమస్యలు తన దృష్టికి తీసుకురాగా వాటర్ బోర్డ్ హెచ్,ఎం,డబ్ల్యూ ఎస్ డీజీఎం శ్రీమతి సురేఖకు, మేనేజర్ పవన్ కుమార్ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. డీజీఎం సురేఖ స్పందిస్తూ పది రోజుల్లో ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలపడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో సాయి సామ్రాట్ నగర్ కాలనీ అధ్యక్షులు



దారాల మధు, మాజీ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నరసింహచారి, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో సిజిఆర్

జిన్నారం, మార్చి 16 (ప్రజాదర్బార్):జిన్నారం మున్సిపల్ పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలలో సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించిన శ్రీ మల్లికార్జున స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, చిమ్ముల గోవర్ధన్ రెడ్డి మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్‌తో కలిసి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కళ్యాణోత్సవాన్ని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన భక్తుల కోసం సిజిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చిమ్ముల గోవర్ధన్ రెడ్డి అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు, స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ



నాయకులు, భక్తులు,గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సంతాపం తెలిపిన భారతి చారిటబుల్ ట్రస్ట్



గీసుకొండ ప్రజాదర్బార్ మార్చి16: దేశంలోనే గంగాదేవి పల్లె గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన మాజీ సర్పంచ్ కూసం రాజమౌళి కీర్తిశేషులు కావడంతో ఆయన కుటుంబాన్ని సోమవారం వరంగల్ రామన్నపేట లోని డాక్టర్. ఏ. రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్టు సభ్యులు అందరూ గీసుకొండ కు వెళ్లి స్వర్గీయ రాజమౌళి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం తెలియజేసారు. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్. ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ గంగాదేవి పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడంలో స్వర్గీయ రాజమౌళి తాను సర్పంచిగా చేసిన కృషి అని అన్నారు. ఈ గ్రామానికి మాకు అవినావా సంబంధం ఉందని తెలియజేశారు. అలాగే 2001 సంవత్సరంలో ఈ గ్రామాన్ని సందర్శించినప్పుడు కొన్ని ఆశ్చర్యం కొలిపే విషయంలు తెలుసుకొని చాలా సంతోషం కలిగించినదనీ అన్నారు . ఈ గ్రామంలో ప్రతి నల్లాకు ఆన్ ఆఫ్ చేయడము తప్పనిసరి చేయడం జరిగినదనీ వాడిన వృధా నీళ్లను వేస్ట్ చేయకుండా పూల మొక్కలకు అలాగే కూరగాయల మొక్కలకు దారి తీసి పంపడం, ఇంటింటికి ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం ముఖ్యంగా చెప్పాలంటే ఈ గ్రామం మొత్తం మద్యపాన నిషేధం ప్రజలంతా ముక్తకంఠంతో ప్రతిజ్ఞ చేయడం చాలా సంతోషకరంగా అప్పుడు జరిగినదనీ అన్నారు. ఈ సందర్భంగా అప్పటి గ్రామ సర్పంచ్ అయినా కూసమ్ లలిత నీ ఆ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఘనంగా ట్రస్టు చే సన్మానించారనీ తెలిపారు. దురదృష్టవశాత్తు వారు మరణించిన వేల వేము అందుబాటులో లేకపోవడం వలన వారిని చివరి గాచూడలేకపోవడం అనే బాధ మాకు కలిగించిందనీ సందర్శించి వారి చిత్రపటానికి పూలమాల వేస్తూ నివాళులు అర్పించటం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమౌళి కుమారులు రమేష్, ఈశ్వరయ్య కూతురు జ్యోతి కార్యవర్గ సభ్యులు ఆడెపు రవివర్మ, యాదగిరి, లింగమూర్తి, సత్యనారాయణ, శ్రీకాంత్ మరియు తదితర స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

# మామునూర్ ఠాణా లో డీసీపీ అంకిత్ కుమార్ ఆకస్మిక తనిఖీ

## - రోడ్డు ప్రమాద స్థలం పరిశీలన
## - రికార్డులు పక్కాగా ఉండాలి.. విధుల్లో నిర్లక్ష్యం వద్దు - పోలీసులకు డీసీపీ ఆదేశం

**వరంగల్ నేర విభాగం(ప్రజాధర్బార్ ప్రతినిధి)16మార్చి:** ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శనివారం మామునూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ ప్రాంగణం, కార్యాలయ నిర్వహణతో పాటు రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాల (సీజ్డ్ వెహికల్స్) స్థితిగతులను పరిశీలించి, వాటి నిర్వహణపై అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం పర్వతగిరి సర్కిల్ పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, అక్కడ సిబ్బంది పనితీరును సమీక్షించారు. పోలీస్ స్టేషన్లు, సర్కిల్ కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ ఎప్పటికప్పుడు అప్‌డేట్‌గా ఉండాలని స్పష్టం చేశారు. విధుల్లో క్రమశిక్షణ పాటిస్తూ, బాధితులకు సత్వర న్యాయం అందించేలా మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ తనిఖీల్లో మామునూర్ ఏసీపీ వెంకటేష్, పర్వతగిరి సీఐ రాజగోపాల్, మామునూర్ సీఐ శ్రీనివాస్ పాల్గొన్నారు. మరోవైపు, ఈ నెల 14న మామునూర్ పోలీస్ స్టేషన్ ఎదుట జరిగిన



ఘోర రోడ్డు ప్రమాద స్థలాన్ని డీసీపీ అంకిత్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రమాదం జరిగిన తీరును, దర్యాప్తు పురోగతిని ఏసీపీ వెంకటేష్‌తో కలిసి సమీక్షించారు. కేసును లోతుగా విచారించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని దర్యాప్తు అధికారికి (ఐఓ) ఆదేశాలు జారీ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ప్రాణాంతక ప్రమాదాలు పునరావృతం కాకుండా బ్లాక్ స్పాట్ల గుర్తింపు, తగిన నివారణ చర్యలు చేపట్టాలని మామునూర్ ఎస్‌హెచ్‌ఓకు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, నిరంతరం నిఘా ఉంచాలని ఆదేశించారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న డీసీపీ, ప్రజలకు జవాబుదారీగా ఉంటూ పోలీస్ శాఖ ప్రతిష్టను పెంచేలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

# గిరి జన విద్యార్థుల భాషా అభివృద్ధి కి మరో అడుగు

**లక్ష్మీదేవిపల్లి మార్చి 16 ప్రజా దర్బార్** పాల్వంచ ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళా శాల అధ్యాపకురాలికి ఐసిఎస్ఎస్ ఆర్ మైనర్ రీసెర్చ్ ప్రాజెక్టు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ప్రభుత్వ డిగ్రీ అటానమస్ కళా శాల పాల్వంచ మరో విశిష్టమైన శాస్త్రీయ విజయాన్ని సాధించింది. కళాశాలలో హిందీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్ గా సేవలందిస్తున్న డా. టి. అరుణ కుమారి కి ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్ నుండి ప్రతిష్టాత్మకమైన మైన ర్ రీసెర్చ్ ప్రాజెక్ట్ మంజూరైంది.డా.అరుణ కుమారి చేపట్టనున్న పరిశోధన అంశం ఆదివాసి విద్యార్థుల హిందీ భాషా అభ్యాసంలో ఉన్న సవాళు „, వాటి పరిష్కారాలు.బహుభాషా, సామా జిక-సాంస్కృతిక అధ్యయనం" అనే ప్రాధాన్యమైన అంశం పై కొనసాగనుంది.గిరిజన విద్యార్థులు హిందీ భాషను నేర్చుకునే సమయంలో ఎదుర్కొనే భాషా,సామాజిక మరియు సాంస్కృతిక అడ్డంకులను విశ్లేషించి, వాటికి తగిన పరిష్కార మార్గాలను సూచించడం ఈ పరిశోధన ప్రధాన లక్ష్యం.గిరి జన ప్రాంతా ల్లో విద్యా అభివృద్ధికి, భాషా బోధన లో నూతన విధానా లు తీసుకురావడంలో ఈ పరి శోధన కీలక పాత్ర పోషించనుంద ని విద్యావేత్త లు పేర్కొంటున్నారు. జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక సంస్థ అయిన ఐ సి ఎస్ ఎస్ ఆర్ ఈ ప్రాజెక్ట్‌ను మంజూరు చేయడం ద్వారా కళాశాల విద్యా ప్రతిష్టను మరింతగా పెంచింది.ఈ సందర్భంగా



కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పోలారపు పద్మ, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు డా. అరుణ కుమారి ని అభినంది స్తూ, ఈ పరి శోధన గిరిజన విద్యార్థు ల విద్యాభివృద్ధి కి మార్గదర్శకంగా నిలవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విద్యా రంగానికి ఇది ఒక గొప్ప గుర్తింపుగా నిలిచింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జె మాధవి డి రమేష్ డాక్టర్ కొండలరావు డాక్టర్ వేముల కామేశ్వరరావు డాక్టర్ స్వరూప రాణి విజయ ప్రసాద్ పొట్లపువ్వు శ్రీనివాస్ రావు పారెల్లి శ్రీనివాస్ కోటగిరి రాంబాబు డాక్టర్ ఎన్ శ్రీదేవి డాక్టర్ నియాజ్ పర్వీన్ డాక్టర్ టి.రమేష్ డాక్టర్ లీల సౌమ్య బి రమేష్ విమల హారిక వకుల ధర్మారావు రాజ్ కుమార్ బాబ్జి ఖాన్ కరేమా మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# రైతు భరోసా కోసం ఎదురుచూపుల్లో రైతన్నలు...

**సదాశివనగర్, 16 మార్చ్ ప్రజాదర్బార్:**కేంద్ర ప్రభుత్వం అందించే పీఎం కిసాన్ నిధులు రైతుల ఖాతాల్లో జమ అయినప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వం అందించే రైతుబరోసా సాయం ఇంకా అందకపోవడం రైతుల్లో ఆవేదన కలిగిస్తోంది. పంటల సాగుకు అత్యంత కీలకమైన ఈ సాయం లేకపోవడం వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని రైతులు తెలిపారు, విత్తనాలు, ఎరువులు మరియు పంటల సాగుకు అవసరమైన ఇతర సామాగ్రి కొనేందుకు రైతు భరోసా సాయం అత్యంత అవసరం. అయితే, సాయం ఆలస్యం కావడం వల్ల కొన్ని రైతులు పంటల పనులు ప్రారంభించడంలో సమస్యలను ఎదుర్కొంటున్నారు.రైతు సంఘాల నాయకులు మరియు గ్రామ రైతులు ప్రభుత్వం వెంటనే రైతు బరోసా నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పీఎం కిసాన్ సాయం ఖాతాల్లో జమ అయినప్పటికీ, రైతుబంధు అందక రైతులు ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని చిన్న మరియు మధ్యస్థాయి రైతులు ఈ నిధులపై అధికంగా ఆధారపడుతుండడంతో, ఆర్థిక సహాయం ఆలస్యం కావడం వల్ల వారి ఆందోళన పెరిగింది. అధికారులు సమస్యను గమనించి,




తక్షణమే రైతు బోరోసా నిధులను విడుదల చేయాలని కోరుత ున్నారు.రైతులు నిరాశ వ్యక్తం చేస్తూ, ప్రభుత్వం రైతు భరోసా సాయం వెంటనే విడుదల చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# తైబజార్, పశువుల సంత వేలం నిర్వహణ

**దౌల్తాబాద్ మార్చి 16 (ప్రజాదర్బార్)**సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో సోమవారం తైబజార్ , పశువుల సంత వేలం గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి అనురాధ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పశువుల సంతకు సంబంధించిన వేలంపాటలో అబ్బగౌని స్వామిగౌడ్ పాల్గొని రూ.1,80,000కు వేలంపాట దక్కించుకున్నారు. పశువుల సంతకు ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ఠ ధర రూ.1,79,550గా ఉండగా, దానికంటే ఎక్కువ మొత్తానికి ఆయన వేలం పొందడం జరిగింది. ఇక కూరగాయల మార్కెట్‌కు ప్రభుత్వం నిర్ణయించిన కనిష్ఠ ధర రూ.4,05,700గా ఉండగా, వేలంపాటలో రూ.3,12,000 మాత్రమే రావడంతో ఆ వేలాన్ని తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ నేపథ్యంలో కూరగాయల మార్కెట్ వేలంపాటను ఈ నెల 18న మళ్లీ నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచ్ ముచ్చమర్రి



అనురాధ రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీఓ శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఆది బాలకృష్ణ , వార్డు సభ్యులు నాగరాజు, ప్రవీణ్ గౌడ్, వంశీ, శ్రీకాంత్, నాయకులు నర్సింలు, యేసు, మల్లేశం, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, మార్చి 16(ప్రజాదర్బార్, ప్రతినిధి)** రైతులు జిల్లాలో కూరగాయల పంటల సాగు విస్తీర్ణం పెంచాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ కలెక్టరేట్లోని తన చాంబర్లో సోమవారం పలువురు రైతులకు, ఉచిత ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ లను అందించారు. ఈ సందర్భంగా రైతులతో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు కూరగాయల సాగును పెంచేలా కృషి చేయాలని అన్నారు. ఐదు రకాల కూరగాయల విత్తనాలు గల కిట్ ల ద్వారా రైతులకు మేలు కలుగుతుందని అన్నారు. ఈ విత్తనాల ద్వారా నాణ్యమైన కూరగాయలు ఉత్పత్తి అవుతాయని పేర్కొన్నారు. రైతులందరూ ఈ విత్తనాలను సాగు చేసేలా దృష్టి సారించాలని సూచించారు. ఉద్యానవన పంటల అధికారుల మండలాలలో ఈ విత్తనాల కిట్లు పంపిణీ చేయబడతాయని వివరించారు. ఈ విత్తనాలు అర ఎకరంలో సాగు చేయడానికి సరిపోతా



యని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన పంటల అధికారి రమణ, ఇతర అధికారులు, సిబ్బంది, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు ఇంటి పైన బిజెపి కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

## పిఏసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)**మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ఏర్పాటుచేసిన పత్రిక సమావేశంలో మాట్లాడుతూమొన్న గాంధీభవన్ లో జరిగిన ఎస్సీ చైర్మన్ గా కవ్వంపల్లి సత్యనారాయణ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ గారు మాట్లాడుతూ హిందూ మతాన్ని గాని హిందూ ధర్మాన్ని గాని కించపరిచినట్టుగా మాట్లాడలేదు కేవలం బ్రాహ్మణులు సంస్కృతంలో దీవించే వాక్యాలు అర్థం కాని రీతిలో ఉన్నాయని చెప్పడం జరిగింది దీనిపై నిన్న గాంధీభవంలో పత్రికా సమావేశం నిర్వహించి బ్రాహ్మణుల మనోభావాలు కించపరిచినట్టుగా అనిపిస్తే దానికి వివరణ కూడా ఇవ్వడం జరిగింది తను మాట్లాడిన మాటలు పొరపాటు అనిపిస్తే అపాలజీ చెప్పడం జరిగింది .అయినా కూడా ఈరోజు ఉదయం హైదరాబాదులోని ఎమ్మెల్యే నివాసంపై కొంతమంది బిజెపి కార్యకర్తలు కోడిగుడ్లతో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాము అని తెలంగాణ ఉద్యమకారుడు దళితుడైన తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు మీద కక్ష సాధింపు చేస్తున్న బండి సంజయ్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాము ఇదేవిధంగా కవ్వింపు చర్యలకు పాల్పడితే రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు దళిత సంఘాల కార్యకర్తలు అందరూ ఏకమై బిజెపి పార్టీకి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరిస్తున్నాము ఈ కార్యక్రమంలో తుంగతుర్తి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పుల రాంబాబు,సర్పంచులు దాసరి రేణుక శ్రీను, మిర్యాల శ్రీను.సమిధన్ మండల కోఆర్డినేటర్ మాచర్ల అనిల్ కాన్స్టో, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ వీరబోయిన గంగరాజు యాదవ్,టౌన్ కాంగ్రెస్ నాయకులు బొంకూరి నాగయ్య, మల్లెపాక సుమన్, కొండ పరశురాం,అందె పర్శరామ్, తడకమళ్ళ వెంకన్న తదితరులు పాల్గొన్నారు

# మల్లన్న నామస్మరణంతో భక్తుల తన్మయత్వం

## - మహాఘట్టం అగ్నిగుండాలతో ముగిసిన బ్రహ్మోత్సవాలు

**కొమురవెల్లి మార్చి 16 (ప్రజాదర్బార్) :** తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలలో ఒకటైన కొమురవెల్లి మల్లన్న స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారుజామున నిర్వహించిన మహాఘట్టం అగ్నిగుండాలతో జాతర బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ వేడుకను వీరశైవ ఆగమ శాస్త్ర ప్రకారం నిర్వహించారు. మూడు నెలల్లో 9 ఆదివారాల పాటు నిర్వహించిన ఉత్సవాలకు భక్తులు రాష్ట్ర నలుమూలల నుండి భక్తులు భారీగా తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అంతేకాకుండా వీఐపీల సంఖ్య గణనీయంగా పెరిగింది. రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, ఎమ్మెల్యేలు పల్లా, అసెంబ్లీ మాజీ డిప్యూటీ స్పీకర్ టి. పద్మారావు, మాజీ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, చామకూర మల్లారెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిలతో పాటు పలు జిల్లాలకు చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు,జిల్లా కోర్టులకు చెందిన పలువురు న్యాయమూర్తులు, అధికారులు మల్లన్న క్షేత్రానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సోమవారం ఉదయం గణపతి, గౌరీపూజ, స్థాపిత మంటపారాధన, అనంతరం అష్టబలి, అగ్నిశాంతి పూజా కార్యక్రమాలు నిర్వహించి అశేష జనుల మధ్య ఎంతో భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు దాటారు. అనంతరం ఆలయంలో స్వామివారికి ఏకాదశ



రుద్రాభిషేకం, మహాహారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ, మహాదాశిర్వచనము, నిర్వహించారు. ఉత్సవాలను విజయవంతం చేసేందుకు ఆలయ ఈవో కృష్ణ ప్రసాద్,ఆలయ పాలక మండలి సభ్యులు, ఆలయ ఏఈవో బుద్ధి శ్రీనివాస్, సుదర్శన్ పర్యవేక్షకులు చంద్రశేఖర్ ,అర్చకులు, ఒగ్గు పూజారులు, సిబ్బంది శ్రమించారు. హుస్నాబాద్ ఏసీపీ సదానందం,చేర్యాల సీఐ రమేష్, కొమురవెల్లి ఎస్ఐ మహేష్ తో పాటు జిల్లాలోని పలువురు సీఐ, ఎస్సైలు, భక్తులకు ఇబ్బందులు రాకుండా బందోబస్తు నిర్వహించారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిక కాంగ్రెస్ పార్టీతోనే నా పయనం: భీంరావు పాటిల్

**బోథ్, ప్రజాదర్బార్, మార్చ్ 16**సోనాల ప్రజల చిరకాల కోరికలను నెరవేర్చిన పార్టీ కాంగ్రెస్ అని, ఇకపై తన రాజకీయ ప్రయాణం కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతుందని బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ భీంరావు పాటిల్ తెలిపారు.హైదరాబాద్‌లోని రవీంద్రభారతి వద్ద ఆదిలాబాద్ జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో భీంరావు పాటిల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనాల ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రధాన రహదారి సీసీ రోడ్ మంజూరు చేసి పనులు పూర్తి చేయించినది కాంగ్రెస్ పార్టీనేనని పేర్కొన్నారు. ఆ రహదారి నిర్మాణంతో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తొలగిపోయాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నరేష్ జాదవ్, బోథ్ కాంగ్రెస్ నాయకుడు మరియు ఇన్‌చార్జ్ ఆడే గజేందర్, మాజీ కేంద్ర మంత్రి వేణుగోపాల చారి, ఏఐసీసీ విచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కుమార్, మాజీ సహకార సంఘం డైరెక్టర్ లోలపు పోశెట్టి,



కాంగ్రెస్ పార్టీ నాయకులు మునేశ్వర్ సోమన్న తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసీ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ రాజ్ జెతేందర్ నాథ్

**అల్వాల్, మార్చి 16 (ప్రజాదర్బార్) :** అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం డివిజన్‌కు సంబంధించిన అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల కోసం మాజీ కార్పొరేటర్, 190, 191 డివిజన్ ఇన్‌చార్జి రాజ్ జెతేందర్ నాథ్ జిహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ (ఐఏఎస్) ను మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా డివిజన్‌కు సంబంధించిన పాత పెండింగ్ ఫైళ్లు, కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక వసతుల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై చర్చించారు. సమస్యలను కమిషనర్ ఆర్.వి. కర్ణన్ శ్రద్ధగా పరిశీలించి, పెండింగ్ అంశాల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ సహకారం అందిస్తున్న కమిషనర్‌కు రాజ్ జెతేందర్ నాథ్ కృతజ్ఞతలు




తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ఆనంద్ బాగ్ మాజీ కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఉన్నారు.

# టీకాలతోనే గాలికుంటు వ్యాధి నివారణ

**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 16(ప్రజాదర్బార్)**గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కే .రమేష్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండలం వెంకటాపురం గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పశువులకు ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కర్రే మాధవి కరుణాకర్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గేదలు, ఆవులకు గాలికుంటు వ్యాధి రాకుండా ముందస్తుగా ఇప్పించాలని అన్నారు. గ్రామంలో 182 పశువులకు టీకాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి,



డాక్టర్ రామారావు ,జిఎం మహేష్, హర్ష, ఎల్ ఎస్ ఏ శేఖర్, వెటర్నరీ అసిస్టెంట్లు శంషుద్దీన్ ,రాఘవేంద్ర, రైతులు గుంటి మహేష్, స్వప్న పాల్గొన్నారు

## రాజాపేట మండలంలో
# అదనపు కలెక్టర్ పర్యటన

**-గ్రామాభివృద్ధిపై అధికారులకు సూచనలు**







**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 16:** రాజాపేట మండలంలోని దూదివెంకటాపురం,రేణికుంట గ్రామాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సోమవారం పర్యటించారు. దూదివెంకటాపురంలో నిర్వహించిన గ్రామసభలో పాల్గొని గ్రామ అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని తెలిపారు.ప్రభుత్వ పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా సహకరించాలని గ్రామస్థులను కోరారు.అనంతరం రేణికుంటలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.పిల్లలకు పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని సూచించారు.అలాగే గ్రామ నర్సరీని పరిశీలించి మొక్కల పెంపకం,సంరక్షణపై శ్రద్ధ వహించాలని తెలిపారు.గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించి సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు.మార్చి 31లోపు ఇంటి పన్ను వసూళు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కిషన్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా

**- అన్నారం పల్లె దావకాన పరిశీలించిన ఎస్పీ నరసింహ ఐపీఎస్**



**తుంగతుర్తి (ప్రజాదర్బార్)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి మండలం అన్నారం గ్రామంలో పల్లె దావకానను ఎస్పీ నర్సింహా ఐపీఎస్ గారు పరిశీలించారు.పల్లె దావకాన డాక్టర్ మరియు సిబ్బందితో మాట్లాడి వసతులను తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.గ్రామీణ స్థాయిలో పల్లె దావకానాల యొక్క ఆవశ్యకతను వారికి వివరించి అనారోగ్యంతో వచ్చే ప్రజలకు మంచి వైద్యం అందించి భరోసా కల్పించాలని సూచించారు. స్థానికంగా ఉన్న ప్రభుత్వ దావకానాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని వైద్య సదుపాయాలు పొందాలని.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు సూర్యాపేట డివిజన్ డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నరసింహారావు, ఎస్సై క్రాంతి కుమార్వ, సైదులు , వీరన్న, గ్రామ సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు, డాక్టర్ రమ్య, గ్రామ ఆశా వర్కర్లు ఉన్నారు

# కార్పెంటర్స్ అందరూ ఐక్యంగా ఉండాలి

**-అసోసియేషన్ అధ్యక్షులు రమణాచారి**



**పినపాక, మార్చి 16, ప్రజాదర్బార్:** కార్పెంటర్స్ అందరూ ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు సహకరించుకోవాలని కార్పెంటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కోయిలకుంట్ల రమణాచారి అన్నారు సోమవారం పినపాక మండలంలోని ఏడుళ్ల బయ్యారం గ్రామంలో కార్పెంటర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పెంటర్ల వృత్తి అభివృద్ధి, కార్పెంటర్లకు ఎదురవుతున్న సమస్యలు, ప్రభుత్వ సహాయం వంటి అంశాలపై చర్చించారు. కార్పెంటర్లకు ప్రభుత్వం మరిన్ని సంక్షేమ పథకాలు అందించాలని సభ్యులు కోరారు. అలాగే ఆధునిక పరికరాలు, శిక్షణ కార్యక్రమాలు అందించి వృత్తిని అభివృద్ధి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. సంఘం బలోపేతానికి సభ్యులంతా ఐక్యంగా పనిచేయాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ఉపాధ్యక్షులు తంగెల్లపల్లి సురేష్, సింహాద్రి వీరభద్రం, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 16 :** చౌటుప్పల్ మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సోవవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలు,వైద్య సిబ్బంది హాజరు,రోగులకు అందిస్తున్న చికిత్స,మందుల లభ్యత తదితర అంశాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని,అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూడాలని అధికారులను ఆదేశించారు. గడువు ముగిసిన మందులను వెంటనే తొలగించాలని సూచించారు.అలాగే ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ రోగులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని వైద్య సిబ్బందికి తెలిపారు.గర్భిణీ స్త్రీలకు అందిస్తున్న వైద్య సేవలు,పాటిస్తున్న విధానాలపై కూడా అదనపు కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వం గ్యాస్ ధరలు తగ్గించాలని కోరుతూ సీపీఐ రాస్తారోకో..



**.లిమార్చి16: (ప్రజా దర్బార్)** చిలుకూరులో రాస్తారోకో చేస్తున్న సీపీఐ నాయకులుచిలుకూరు: పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలని డిమాండ్ చేస్తూ సోమవారం సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో కోదాడ– జడ్చర్ల జాతీయ రహదారిపై చిలుకూరు బస్టాండ్ సెంటర్లో గ్యాస్ బండలతో నిరసన వ్యక్తం చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పెంచిన గ్యాస్ ధరలను తక్షణమే తగ్గించి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం తగ్గించాలని డిమాండ్ చేశారు. ఇరాన్ అమెరికా ఇజ్రాయిల్ యుద్ధంను ఆపాలని యుద్ధం వద్ద శాంతి యుతంగా ఉండాలని అన్నారు. యుద్ధం ఆపేందుకు ప్రపంచ దేశాలు సమన్వంగా ఉండాలని అన్నారు. రాస్తారోకో ఘటన స్థలంకు పోలీసులు వచ్చి రాస్తారోకోను విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు, గ్రామ శాఖ కార్యదర్శులు సాహెబ్ అలీ, చిలువేరు అంజనేయులు, సీపీఐ నాయకులు, సీపీఐ వార్డు సభ్యులు మహిళలు. మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 31లోపు ఇంటి పన్ను వసూళ్లు పూర్తి చేయాలి

**-కొలనుపాక పంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు**



**యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ప్రజాదర్బార్ మార్చి 16:** ఆలేరు మండలం కొలనుపాక గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు సోమవారం తనిఖీ చేశారు. కార్యాలయ నిర్వహణ,రికార్డుల విధానాన్ని పరిశీలించి సిబ్బంది హాజరు వివరాలు చూశారు.గ్రామ ప్రజలకు సమయానికి సేవలు అందించాలని సూచించారు.గ్రామ పంచాయతీ అభివృద్ధికి ఇంటి పన్ను వసూలు కీలకమని పేర్కొంటూ,మార్చి 31లోపు వంద శాతం పన్ను వసూలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గడువులోపు పూర్తి చేయకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అనంతరం నర్సరీలను సందర్శించి మొక్కల పెంపకం,సంరక్షణపై శ్రద్ధ వహించాలని సూచించారు.అలాగే పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతను ప్రతిరోజూ పరిశీలించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ కిషన్,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే మృతి



**దండేపల్లి,మార్చి 16(ప్రజా దర్బార్) :** ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీర గోవింద్ నాయక్ అనారోగ్యంతో దండేపల్లి మండలం లింగాపూర్ గ్రామంలోని తన స్వగృహంలో సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు.గోవింద్ నాయక్ ది దండేపల్లి మండలం అయినప్పటికీ ఖానాపూర్ నియోజకవర్గం నుండి 1985 లో స్వతంత్ర అభ్యర్థిగా,1994 తెలుగుదేశం,2004 లో టిఆర్ఎస్ అభ్యర్థిగా మూడుసార్లు గెలుపొందారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న గోవింద్ నాయక్ తన స్వగృహంలో తుది శ్వాస విడిచారు. మాజీ ఎమ్మెల్యే మృతి చెందారని తెలుసుకున్న బంధువులు, ఆయన అభిమానులు శోకసముద్రంలో మునిగారు.ఆయన మృతి పట్ల వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.ఆయనకు భార్యా అనూష బాయి, కుమారులు అరవింద్ నాయక్, మిలన్ నాయక్, చందన్ నాయక్ ఉన్నారు.

# విద్యార్థులు ఉపాధ్యాయులు మారినవేళ

**- చెరువుపల్లి ప్రాథమిక పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు**



**మాడుగులపల్లి /ప్రజా దర్బార్ మార్చి 16:** –మాడుగులపల్లి మండలంలోని చెరువుపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో సోమవారం స్వపరిపాలన దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది .ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవి మాట్లాడుతూ మా పాఠశాలలో అన్ని సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో వైభవంగా జరుపుకుంటాం అని, విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు , క్రీడలు వంటివి నేర్పుతున్నామని అన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు అయినవేళ ఎమ్మెల్యే కలెక్టర్ డాక్టర్ గా విద్యార్థులు వారి విధులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు జ్యోతి యాదయ్య, విద్యార్థులు పాల్గొన్నారు

# జీపీ కార్మికులను సన్మానించిన సర్పంచ్




**యాదాద్రి(తుర్కపల్లి) మార్చి 16(ప్రజాదర్బార్)** తుర్కపల్లి మండలం తిరుమలపురం గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామపంచాయతీ కార్మికులను సర్పంచ్ దోనికేన రేణుక వెంకటేష్ యాదవ్ సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ప్రతిరోజు పారిశుద్ధ్య పనుల్లో నిమగ్నమై గ్రామానికి సేవలను అందిస్తున్న కార్మికులను సన్మానించడం సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నూకల శ్రీనివాస్ యాదవ్, వార్డు సభ్యులు వంగ కరుణాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

# కేంద్ర ప్రభుత్వం నిత్యవసర వస్తువులు, గ్యాస్ ధరలను తగ్గించాలి –ఉస్తేల సృజన



**చింతలపాలెం ప్రజాదర్బార్** సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర విభాగ మహిళా అధ్యక్షురాలు ఉస్తేల సృజన మాట్లాడుతూ ఇరాన్ పై అమెరికా ఇజ్రాయిల్ దాడిని ఖండిస్తూ యుద్ధవాతావరణం నివారించాలని, పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలతో పాటు గ్యాస్ ధరలు పేదలపై భారాన్ని కేంద్ర ప్రభుత్వం తగ్గించాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ సెంటర్లో గ్యాస్ బండలతో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి చింతరాల రవి , గ్రామ శాఖశాఖ గంధం మంగయ్య,మాజీ సర్పంచ్ గోనె లక్ష్మి అంకయ్య ,అబ్దుల్,భాష,సత్యనారాయణ ,తాళ్లూరు సత్యం ,శ్రీనివాస్ రెడ్డి,రామారావు,అంకరాజు,నాగేశ్వరావు, వెంకట్, మధురెడ్డి వీరయ్య ,శీను, బాలు ,ఎలమంద సిపిఐ పార్టీ నాయకులు , మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీలకు చట్ట బద్దత కల్పించాలి,

**- బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్,**



**ప్రజాదర్బార్, కుత్బుల్లాపూర్, మార్చి,16,** బడ్జెట్ సమావేశాల్లో భాగంగా సోమవారం నిర్వహించిన గవర్నర్ ప్రసంగంలో ప్రభుత్వం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించకుండా గవర్నర్ నోటి వెంట అవాస్తవాలు చెప్పించడాన్ని నిరసిస్తూ సభ నుంచి వాకౌట్ చేసిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు. అనంతరం ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ ప్రభుత్వ తీరును నిరసిస్తూ అమర వీరుల స్తూపం వద్ద బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మరియు ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు పరిశీలన



**పెంచికల్ పేట్, ప్రజాదర్బార్ :** పెంచికల్ పేట్ మండలం దరోగపల్లి సర్పంచ్ బొట్టుపల్లి కృష్ణవేణి హరీష్ ఆదేశాల మేరకు దరోగపల్లి గ్రామ పంచాయతీలో నూతన వివో భవనం మరియు ప్రాథమిక పాఠశాల మరుగుదొడ్ల నిర్మాణ పనులను యువ నాయకుడు హరీష్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడిన హరీష్ నాణ్యతతో పాటు వేగంగా పనులను పూర్తి చేయాలని, అభివృద్ధి కార్యక్రమాలను త్వరితగతిలో అమలు చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గ్రామంలో ఇలాంటి మౌలిక సదుపాయాలు త్వరగా పూర్తయ్యేలా చూడాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మధుకర్‌తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టం మార్పును సహించేది లేదు - లక్ష్మీ నరసింహ

## - ఉపాధి హామీ కూలీలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది



**చిట్యాల మార్చి 16 (ప్రజాదర్బార్)**మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పూర్తిస్థాయిలో పునరుద్ధరించాలని, ప్రజల హక్కులను తిరిగి కల్పించడంతోపాటు పంచాయతీల పాలనాధికారాన్ని పునరుద్ధరించాలని, విబిజి రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మి నర్సింహా అన్నారు. చిట్యాల మండల మండలంలోని వనిపాకల, వటిమర్తి, నేరడ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ రాజశేఖర్ రెడ్డి తో కలిసి ఉపాధి హామీ లబ్ధిదారులతో మాట్లాడి,సంతకాల సేకరణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల ఉపాధి హక్కును కాలరాస్తూ, గ్రామపంచాయతీలకు రాజ్యాంగబద్ధంగా లభించిన అధికారు లను నిర్వీర్యం చేస్తోందని,కేంద్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన ఉద్యమం లో మేము సైతం అంటూ గ్రామ గ్రామాన ఉపాధి హామీ కూలీలతో ముచ్చటించి వారికి మేము అండగా ఉంటామని తెలుపుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టం మార్పును ఎట్టి పరిస్థితుల్లో మేము సహించేది లేదని అందుకు ఉపాధి కూలీలతో సంతకాల సేకరణ చేపట్టడం జరిగిందని మోడీ సర్కార్ మొండిగా వ్యవహరించి పేద ప్రజలకు ఇబ్బంది కలిగే విధంగా కార్యక్రమాలను తీసుకురావద్దని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్దించాలని,విబిజి రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, డిమాండ్ చేశారు. ఉపాధి హక్కు పథకం వలన గతంలో ప్రజలు సంవత్సరానికి వంద రోజులు పని హక్కు ఉండేదని, కానీ ఇప్పుడు వి బి జి రామ్ చట్టం వలన కూలీల పని అవకాశాలు తగ్గి, తక్కువ వేతనాలకు పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు.



మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వనిపాకల సర్పంచ్ కొన్ రెడ్డి మహిపాల్ రెడ్డి,నేరడ గ్రామ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, వటిమర్తి సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను,ఉపసర్పంచ్ లు బద్దుల లింగస్వామి,మిర్యాల మహేందర్, నాయకులు దుబ్బాక రజనీకాంత్ రెడ్డి,బట్టు ఐలేష్, కట్టగూరి మల్లేష్,మేడి నర్సింహా, ఎల్ల వెంకట్ రెడ్డి,దామనూరు పృథ్వి,బూరుగు ముత్యంశెట్టి ఎండి సలీం,కృష్ణయ్య, రాంప్రసాద్, బుర్రి నర్సిరెడ్డి నర్సిరెడ్డి, శ్రీధర్ గాలిబ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు శిరబోయిన కృష్ణయ్య, అద్దెల లింగారెడ్డి, కొండ వెంకన్న, ఉయ్యాల నవీన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సమైక్య భవనానికి శంకుస్థాపన



**సదాశివనగర్ మార్చ్ 16 ప్రజాదర్భార్:**మండలంలోని మోడీగాం గ్రామంలో మహిళా సమైక్య భవనానికి సోమవారం గ్రామ సర్పంచ్ గంగాధర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గంగాధర్ మాట్లాడుతూ మహిళా సమైక్య భవనం గూర్చి ఎమ్మెల్యే మదనమోహన్ రావు గారి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి భవనాన్ని మంజూరు చేశారన్నారు .రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాల సభ్యులు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి సాధించాలని కోరారు. ఏపీఎం ప్రసాద్ మాట్లాడుతూ మహిళా సమైక్య భవనాన్ని మంజూరు చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదనమోహన్ రావు కు మహిళా సంఘాల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో మహిళా సంఘాల సభ్యులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గంగమణి, గ్రామ సంఘం అధ్యక్షురాలు రాజామణి, పంచాయతీరాజ్ ఏ ఈ సురేష్, సీసీ రాజు, వి ఓ ఏ స్రవంతి, వార్డ్ సభ్యులు మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# ఆర్టీఏ కార్యాలయంలో ఏజెంట్ల రాజ్యం- అవినీతి ఆరోపణలు

## - అధికారుల కళ్లెదుటే ఏజెంట్ల దందా... ప్రజల జేబులు ఖాళీ

**తుర్కయంజాల్, మార్చి 16 (ప్రజా దర్బార్)**ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని తుర్కయంజాల్ డివిజన్ మన్నెగూడలో ఉన్న ఆర్టీఏ కార్యాలయంలో ఏజెంట్ల దందా రోజురోజుకు పెరుగుతోందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, అడ్రస్ మార్పు, వాహన బదిలీ వంటి పనుల కోసం వచ్చే ప్రజలు నేరుగా అధికారులను కలిసినా సరైన స్పందన లేకపోవడంతో చివరకు ఏజెంట్లను ఆశ్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందని వాహనదారులు వాపోతున్నారు. సాధారణంగా ఆర్టీఏ కార్యాలయంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ఫీజులు చెల్లించి పనులు పూర్తి చేసుకునే అవకాశం ఉన్నప్పటికీ, అక్కడి పరిస్థితులు భిన్నంగా ఉ న్నాయని ప్రజలు చెబుతున్నారు. ఏజెంట్ల ద్వారా చేస్తేనే పనులు త్వరగా పూర్తవుతాయని చెప్పి అధికారిక ఫీజులతో పాటు అదనంగా భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఆర్టీఏ కార్యాలయం బయట ఏజెంట్లు గుంపులుగా తిరుగుతూ ప్రజలను సంప్రదించి తమ ద్వారా పనులు చేయించుకోవాలని ఒత్తిడి తీసుకువస్తున్నారని స్థానికులు చెబుతున్నారు. కొంతమంది అధికారులు కూడా ఏజెంట్లతో కుమ్మక్కై ఈ వ్యవహారం కొనసాగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో సాధారణ ప్రజలు అనవసరంగా అదనపు ఖర్చులు భరించాల్సి వస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్ పొందాలంటే



ఏజెంట్లకు వేల రూపాయలు ఇవ్వాల్సి వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. వాహన రిజిస్ట్రేషన్, ట్రాన్స్ఫర్, ఇతర సేవల కోసం కూడా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రభుత్వ కార్యాలయంలో పారదర్శకంగా జరగాల్సిన పనులు ఏజెంట్ల ఆధీనంలో ఉండడం ప్రజల్లో అసంతృప్తిని కలిగిస్తోంది. ఇలాంటి పరిస్థితుల వల్ల నిజాయితీగా పనులు చేయించుకోవాలనుకునే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులను నేరుగా కలిసినా సరైన మార్గదర్శకత్వం ఇవ్వకుండా ఏజెంట్ల వద్దకు వెళ్లాలని సూచిస్తున్నారని కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆర్టీఏ కార్యాలయంలో జరుగుతున్న ఈ ఏజెంట్ల దందాపై ఉన్నతాధికారులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో పారదర్శకత పెంచి, ప్రజలకు నేరుగా సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# రోజూ బయట టిఫిన్? ఇక మానేయ్..

## - గ్యాస్ ధరల దెబ్బకు హోటల్స్ ధరలు ఆకాశంతో పోటీ!

**రామారెడ్డి, మార్చి 16: ( ప్రజాదర్బార్ )** :గ్యాస్ సిలిండర్ ధరలు ఆకర్షణీయంగా పెరిగి, రోజు వారీ టిఫిన్ ప్లేట్ రిచ్ అయిపోయింది! హోట ల్ యాజమానులు ఉక్కిరిబిక్కిరి పడుతూ, ధరలు హీరోలా ఎగురవేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ఒక ప్లేట్ టిఫిన్ 40 రూపాయలు, పట్టణాల్లో 50-60 రూపాయల వరకు చేరింది. సామాన్యుల పొట్ట చిన్న పుచ్చుకుంటోంది! ప్రతిరోజూ ఉదయం ఆఫీసుకు వెళ్లేవారు, కూలీలు, ఫ్యాక్టరీ వర్కర్లు బయట టిఫిన్ చేసుకునే అలవాటు. ఇక ఆ అలవా టు మానేయాలని హోటల్స్ యాజమానులే సూచిస్తున్నారు. ఎందుకంటే, రూ. 1200 ధరించే గ్యాస్ సిలిండర్ ఇప్పుడు రూ. 1400-1500 వరకు పెరిగింది. ఒక్క సిలిండర్తో 15-20 రోజులు పోతుంది. హోటల్లో రోజుకు 200-300 ప్లేట్లు విక్రయమైతే, ఖర్చు భారం ఎంతో తెలుసా?రామారెడ్డి మండలంలోని రామారెడ్డి,వంటి గ్రామా ల్లో టిఫిన్ ధరలు ఒక్కడ్డుకొచ్చాయి. ఇద్దరం టిఫిన్ చేస్తే 80-100 రూపాయలు! గతం లో ఒక ప్లేట్ 25-30 రూపాయలే. ఇప్పుడు గ్యాస్ ధరలు 25శాతం పెరిగాయి. మా లాభం తగ్గకుండా ధరలు పెంచా ల్సి వచ్చింది అంటూ రామారెడ్డి హోటల్ యాజ మానులు చెప్పారు. స్థానికులు బాధలు పంచు కుంటున్నారు. రోజువారిగా కూలీ పనిచేసే రమేష్ అన్నారు. రోజుకు రూ. 500-600 సంపాదన. టిఫిన్కు 40 రూపాయలు పెట్టితే, ఇంటికి పంపడానికి ఏమీ మిగలవు. ఇక ఇంట్లోనే తినేస్తాం!" అని తిక్కతో చెప్పారు. పట్టణాల్లో కమ్మెర్షియల్ వాహన డ్రైవర్లు, షాపుల్లో పనిచేసే వారు మరింత ఇబ్బంది పడుతున్నారు. ఒక ప్లేట్ ఇడ్లీ/వడల 50



రూపాయలు, ఉప్మా/పొంగల్ 55 రూపాయలు! ఈ మార్పు గ్రామీణ ఆర్థిక వ్యవస్థపై పెద్ద దెబ్బ. రోజుకు వెయ్యి మంది టిఫిన్ చేస్తే, ఒక్క మండలమే రూ. 40,000-50,000 అదనపు ఖర్చు. ధరలు పెరగడం వల్ల కస్టమర్లు తగ్గారని అంటున్నా రు. మేము ఇబ్బంది పడుతున్నాం అంటూ మరొక యాజమాని అంటున్నారు. ప్రభుత్వం గ్యాస్ సబ్సిడీలు పెంచాలని, హోటల్స్కు స్పెషల్ రేట్లు ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. ఇలా, గ్యాస్ ధరల ఊహించని దెబ్బకు సామాన్య పొట్టలు మాడి పోతాయని అంటున్నారు. బయట టిఫిన్ అలవా టు మార్చుకోవాలా? లేక ప్రభుత్వం టిఫిన్ సెంటర్లను ఆదుకుంటదా అని ప్రజలు కళ్లు తెరిచి వేచి చూస్తున్నారు.

# డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు

## - చరవాణిలో శుభాకాంక్షలు తెలిపిన కంకణాల రాజేశ్వర్



**భీమ్ గల్, మార్చ్ 16: (ప్రజా దర్బార్)** ప్రముఖ కవి, రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు, తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్, నంది అవార్డు గ్రహీత, పరిశోధకులు, విశ్లేషకుడు, ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణ బాధ్యులు డాక్టర్ నందిని సిధారెడ్డి రచించిన "అనిమేశ" కవితా సంపుటికి 2025 కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించడం పట్ల కొరవి గోపరాజు సాహిత్య సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు, ప్రముఖ కవి కంకణాల రాజేశ్వర్ సోమవారం చరవాణిలో సిధారెడ్డితో సంభాషించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంకణాల రాజేశ్వర్ మీడియాతో మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా కొండపాక మండలంలోని బందారం గ్రామంలో నర్రా రత్నమాల, బాలసిధారెడ్డి లకు నందిని సిధారెడ్డి 1955 జూన్ 12న జన్మించాడు. శివారెడ్డి తండ్రి రజకార్లకు వ్యతిరేకంగా పోరాడిన కమ్యూనిస్టు యోధుడు. బందారం, వెల్కటూరు, సిద్దిపేటలో చదువు ముగించుకుని హైదరాబాద్ లోని ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎం.ఎ. పూర్తిచేసి, ఆధునిక తెలుగు కవిత్వంలో సూర్యుడు అనే అంశంపై 1981లో ఎం.ఫిల్ పట్టా పొందారు. 1986లో "ఆధునిక కవిత్వం, వాస్తవికత-అవాస్తవికత" అనే అంశంపై పరిశోధన చేసి పి.హెచ్.డి పట్టా పుచ్చుకున్నాడు. మెదక్ లో కొంతకాలం పని చేసిన తర్వాత సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ గా పనిచేసి 2012లో పదవీ విరమణ పొందారు. విద్యార్థి దశ నుండే కథలు, కవిత్వం వ్రాశాడు. గులాబీ అనే చిన్న పత్రికను కూడా నడిపాడు. మంజీరా రచయితల సంఘం (మరసం) ఏర్పాటు చేసి సాహితీ కార్యక్రమాలను నిర్వహించాడు. మంజీరా బులెటిన్ కు సంపాదకత్వం వహించి ఏడు కవితా సంకలనాలను వెలువరించాడు. సోయి అనే పత్రికకు సంపాదకత్వం వహించాడు. 2001లో తెలంగాణ రచయితల వేదికకు వ్యవస్థాపక అధ్యక్షుడిగా వ్యవహరించాడు. డాక్టర్ నందిని సిధారెడ్డికి కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు వరించడం అనేది తెలంగాణ సాహితీవేత్తలకు గర్వకారణం అని కంకణాల అన్నారు.

# కన్నాపూర్లో 59 పాడి పశువులకు ఉచిత గాలికుంటు టీకాలు..

## - రైతుల ఆనందం భవోద్వేగాలు !

**రామారెడ్డి, మార్చి 16, ( ప్రజాదర్బార్ )** :రామారెడ్డి మండలం కన్నాపూర్ గ్రామంలో సోమ వారం ఉచిత గాలికుంటు టీకా కార్యక్రమం ఘనం గా నిర్వహించారు. మండలపశువైద్యాధికారి డాక్టర్ రామ్చందర్రావు పర్యవేక్షణలో 59 పాడి పశువు లకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమం గ్రామ రైతుల్లో మంచి ఆనందాన్ని కలిగించింది. గ్రామ సర్పంచ్ గొల్ల మహేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పశు వైద్య సిబ్బంది ఎం.ఎస్.రావు (యూ), నారాయణ (జీయూ), పారావెట్రులు, లైవ్స్టాక్ సిబ్బంది, స్థానిక పాడి రైతులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభమై, మధ్యాహ్నం 2 గంటల కు ముగిసింది. ఈ సందర్భంగా సర్పంచ్ గొల్ల మహేష్ మాట్లాడుతూ, గాలికుంటు వ్యాధి వల్ల రైతులు భయపడాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం చేపట్టిన ఈ ఉచిత టీకాలు పశువుల ఆరోగ్యాన్ని రక్షిస్తాయి. రైతుల పాడి వ్యాపారం మరింత బలప డి, ఆదాయం పెరుగుతుందన్నారు. మా మండలం లో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలన్నారు పశువులకు ఉచితంగా టీకాలు



వేసి ప్రభుత్వం చాలా సంతోషం కలిగించింది. గతేడాది గాలికుంటు వల్ల మా పాడి పశువులు పోగొట్టుకున్నాం. ఇక ముందు భయం లేదన్నారు. టీకాలు వేసిన పశువు లు సమస్యలు లేకుండా ఉంటాయి. ధన్యవాదాలు రైతన్నలు వైద్య బృందానికి ధన్యవాదాలు తెలిపారు. గాలికుంటు పశువుల్లో వ్యాధి, మొదటి మూడు నెలల్లో టీకాలు తప్పనిసరి. మండలంలో మరో 100 పాడి పశువులకు త్వరలో టీకాలు వేయను న్నారు. రైతులు పశువైద్య శాఖకు సంప్రదించాలని డాక్టర్ రామ్చందర్ సూచించారు

# గాయపడ్డ జర్నలిస్టు నాగేష్ కు ఇబ్రహీంపట్నం ఆర్థిక సహాయం

**ప్రజాదర్బార్, ఇబ్రహీంపట్నం, మార్చి16:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బిగ్ టివి రిపోర్టర్ ముచ్చర్ల నాగేష్ ఇటీవల న్యూస్ కవరేజ్ కోసం వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో కాలు విరిగింది. నిరుపేద కుటుంబానికి చెందిన నాగేష్ పరిస్థితిని గూర్చి టియుడబ్ల్యూజే (హెచ్ 143) యూనియన్ నాయకుల విజ్ఞప్తి మేరకు పరిస్థితిని అర్థం చేసుకున్న ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి మానవ దృక్పథంతో ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలోని లిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న రిపోర్టర్ నాగేష్ ను పరామర్శించి ఆయనకు 25,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. అదేవిధంగా నంది వనపర్తి గ్రామానికి చెందిన 2003-04 బ్యాచ్ కు చెందిన 10వ తరగతి మిత్రులు తమ వంతు సహకారంగా మిత్రునికి ఆసుపత్రిలో ఆర్థిక సహాయాన్ని అందించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామకృష్ణ, టీయూడబ్ల్యూజే (హెచ్ 143) నియోజకవర్గ



అధ్యక్షులు సురమోని సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి చెరుకూరి రాజు, సురమోని బాబు, హనుమంతు సుదర్శన్, మొలుగు శ్రీను, కిషన్, గోవర్దన్, సైదులు ఇతర యూనియన్ సభ్యులు పి.వెంకటేష్, పి.క్రాంతి, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలి

**ఆర్మూర్,మార్చ్ 16 (ప్రజాదర్బార్ )**ఆర్మూర్, మండలం గోవింద్ పేట్ గ్రామం లోని మహిళా భవన్ లో మహిళా సంఘ సభ్యులకు 15 రోజులు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చేందుకు ఎలీఫ్ సంస్థ ద్వారా ఎంఎస్ఎంఈ ప్రపంచ బ్యాంక్ నిధులతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుట్టు శిక్షణ ఇస్తున్నారు. అందులో బాగంగా గోవింద్ పేట్ గ్రామ మహిళలు వంటింటికే పరిమితం కాకుండా పారిశ్రామిక వేత్తలు గా ఎదగాలి అని సర్పంచ్ అప్పల గణేష్.అన్నారు. మహిళా సంఘ భవనంలో అలీప్ సంస్థ ఆధ్వర్యంలోకుట్టు శిక్షణ శిబిరాన్ని ప్రారంబించారు. మీడియాను ఉద్దేశించి స్థానిక సర్పంచ్ అప్పల గణేష్ మాట్లాడుతూ మహిళలు ఆర్థిక స్వావలంబన పొందాలన్నారు. వివిధ రంగాల్లో రాణిస్తూ పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని అన్నారు. తమ కుటుంబంలో తమ కాళ్ళ పై తాము నిలబడి ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. 15 రోజుల కొట్టు శిక్షణ కార్యక్రమాన్ని మహిళలు సద్వినియోగపర్చుకోవాలన్నారు. బ్యూటిషన్, ఎంబ్రాయిడరీ, మగ్గం వంటి వాటిల్లో ప్రభుత్వం



మహిళలకు ప్రోత్సకాన్ని అందిస్తుందన్నారు. శిక్షణ అనంతరం సర్టిఫికెట్ ద్వారా బ్యాంకు రుణాలు పొంది ఆర్థికంగా ఎదిగేందుకు మహిళలకు ఎంతో దోహదప డుతుందన్నారు. ఈ కార్యక్రమం లో ఫీల్డ్ మేనేజర్ భారత్, ఉప సర్పంచ్ దార్ల సుశేన్, వార్డ్ మెంబెర్ పుష్ప, ఐకెపి ఎపిఎం బుమేశ్వర్ గౌడ్, ట్రైనిలు ముత్తేన్న సంతోషి, సీ సీ, సీ ఎ లు మహిళసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

Publisher,Printer,Owned by Gonguluri Venu Gopal Sharma, Printed at Prajadarbar Printer, H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderbad-39, Published From H.No.2-10-27/1, Main Road, Uppal, Hyderabad- 39 Medchal Malkajgiri District, Telangana State., RNINo. 52925/94, EDITOR :GONGULURI VENU GOPAL SHARMA, Ph & Fax :040-27201814, Cell: 9440391525, E-mail :prajadarbar94@gmail.com